




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 19 గురువారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 274
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..
◆ వర్షాకాల ప్రభావం




11

సింగరేణి వ్యయ
## నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు
ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక-23న ఢిల్లీలో ప్రదానం



2

## స్కూళ్లలో హిందీ బోధనపై వెనక్కి తగ్గిన సర్కార్



9

## రెడిట్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్



8

## ఆమె జీవితం పారమైంది



10

## బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు



2

## కొడాలి నాని అరెస్టు?
కోల్‌కత్తాలో అరెస్టు చేసినట్లు సమాచారం



2

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం తప్పదు

◆ డబుల్ గేమ్ వద్దు.. ఆ దేశాలకు మోదీ వార్నింగ్
◆ ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఉక్కుపాదం మోపాలి
◆ ఉగ్రవాదం ప్రపంచ శాంతికి, స్థిరత్వానికి అతి పెద్ద ముప్పు
◆ జీ-7దేశాలు వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలి
◆ జీ-7 సదస్సు వేదికగా భారత ప్రధాని మోదీ పిలుపు

2




కెనానాస్కిస్-నవభూమిబ్యూరో
ప్రపంచం దృష్టిని ఆకర్షించిన జీ-7 సదస్సు వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. కెనానాస్కిస్‌లో జరిగిన ఔట్‌రీచ్ సెషన్‌లో ప్రసంగించిన మోదీ.. ఉగ్రవాదానికి మద్దతును ఇచ్చే దేశాలపై అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఉగ్రవాదానికి మద్దతునిచ్చే వారిని కొన్నిసార్లు బహుమతులతో సత్కరిస్తున్నారని గుర్తు చేశారు. ఈ ద్వంద్వ వైఖరి తక్షణమే ముగియాలని ఆయన జీ-7 దేశాలకు సూటిగా స్పష్టం చేశారు. ఈ బలమైన సందేశం ప్రపంచ వేదికపై భారతదేశ స్థానాన్ని, ఉగ్రవాదంపై దాని నిబద్ధతను మరోసారి చాటి చెప్పింది.

ప్రపంచ ఆర్థిక శక్తివంతమైన దేశాల కూటమి జీ-7 సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలన్నీ ఏకమై పోరాడాలని.. ఈ విషయంలో అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తక్షణమే విడనాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశాలను జవాబుదారీగా చేయాలని ప్రధాని మోదీ జీ-7 ఔట్‌రీచ్ సెషన్‌లో స్పష్టం చేశారు. ఉగ్రవాదం ప్రపంచ శాంతికి, స్థిరత్వానికి అతి పెద్ద ముప్పుగా పరిణమించిందని మోదీ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగిస్తున్నాయని, ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. "ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశాలను కొన్నిసార్లు బహుమతులతో సత్కరిస్తున్న తీరును మనం చూస్తున్నాము. ఇది అంతర్జాతీయంగా ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. దీన్ని మనం అంతం చేయాలి" అని మోదీ ఉద్ఘాటించారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలను జీ-7 మరింత సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు, సవాళ్లను జీ-7 దేశాలు అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అలాగే ఈ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ పలు

# డిజిటల్ భద్రత పటిష్టం

● డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉంటేనే ప్రజలు క్షేమంగా ఉంటారు
● గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం
● టెక్నాలజీ రంగంలో గూగుల్ సాధిస్తున్న ప్రగతి అనన్యం
● తెలంగాణ ప్రభుత్వం నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ప్రపంచం అత్యంత వేగంగా డిజిటల్ యుగంగా పరివర్తన చెందుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉంటేనే ప్రజలు క్షేమంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ప్రారంభించిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. డిజిటల్ భద్రతే దీనికి ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు.

**నూతన ఆవిష్కరణల భాగస్వామ్యం..**
'గూగుల్ ఒక వినూత్న సంస్థ(ఇన్నోవేటివ్ కంపెనీ).. మాది కూడా ఒక వినూత్న ప్రభుత్వం(ఇన్నోవేటివ్ గవర్నమెంట్) అని సీఎం రేవంత్‌రెడ్డి గూగుల్ అంటే ఏంటో ఒక్క మాటలో చెప్పేశారు. ఈ వ్యాఖ్యలు టెక్నాలజీ రంగంలో గూగుల్ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం కూడా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశాయి. తెలంగాణ యువతకు నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ విశ్వవిద్యాలయం యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతుంది.
తెలంగాణ ఇప్పుడు ఉత్తమ పెట్టుబడులకు

# మావోలకు గట్టి దెబ్బ!

◆ దేవీపట్నం అడవుల్లో పోలీసుల కాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేతలు గాజర్ల రవి, అరుణ, అంజు మృతి
◆ ఏవోబీలో ఉనికి కోల్పోతున్న ఉద్యమం
◆ అటవీ గ్రామాలను జల్లడ పడుతున్న భద్రతాదళాలు
◆ మావో దళాలను తరలిస్తూ భద్రతాదళాలకు చిక్కి హతం

2



**పాడేరు-నవభూమి:** మావోయిస్టులకు గట్టి దెబ్బ తగిలింది. జిల్లాలోని మారేడుమిల్లి పోలీస్‌స్టేషన్ పరిధి దేవీపట్నం మండలం కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నేతలైన గాజర్ల రవి, అరుణ, అంజు మృతి చెందడంతో మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.
మావోయిస్టు ఉద్యమానికి పెట్టని కోటగా ఉండే ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఆ పార్టీ క్రమంగా ఉనికిని కోల్పోతున్నది. ముఖ్యంగా 2016 అక్టోబరు 24న మల్కన్‌గిరి జిల్లా రామ్‌గూడలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 32

# వాహనదారులకు ఫాస్టాగ్ బిగ్ ఆఫర్

● వాహనదారులకు శుభవార్త
● ఫాస్టాగ్ ఏడాది పాసుల జారీ
● రూ.3 వేలతో 200 ట్రిప్పులు
● కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన

2




హైదరాబాద్-నవభూమిబ్యూరో
వాహనదారులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ కొత్త పాసులు తీసుకొస్తోంది. ఈమేరకు కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాసులు జారీ చేస్తామని తెలిపింది. దీని ద్వారా వాహనదారులు జాతీయ రహదారులపై ప్రయాణించినప్పుడు ఆర్థిక భారం తగ్గడంతో పాటు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రయాణం కొనసాగించవచ్చని తెలిపింది. రూ.3 వేలు చెల్లించి పాస్ తీసుకోవచ్చని, దీని ద్వారా ఏడాదంతా 200 ట్రిప్పులు దేశంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చని పేర్కొంది. ఆ వివరాలు తెలుసుకుందాం.
ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. 'అవాంతరాలు లేని హైవే ప్రయాణం కోసం జరుగుతున్న మార్పుల్లో

# మూడో ప్రపంచ యుద్ధం!?

● అలుముకొంటున్న యుద్ధ మేఘాలు
● ఇజ్రాయిల్,ఇరాన్ దేశాల మధ్య యుద్ధంతో
● 2 దేశాలకు మద్దతుగా ప్రపంచ దేశాలు
● అమెరికా,బ్రిటన్,జర్మనీ,ఫ్రాన్స్ ఇజ్రాయిల్ వైపు
● ముస్లిం దేశాలన్నీ ఇరాన్‌కు మద్దతు
● ఇజ్రాయిల్,ఇరాన్ యుద్ధం నివారించకపోతే
● ఇక మూడో ప్రపంచ యుద్ధమే తరువాయి

2



న్యూయార్కు-నవభూమిబ్యూరో
యుద్ధం గెలవడం, ఓడటం అనే విషయాల సంగతి తర్వాత. ఈ సమయంలో ఇజ్రాయెల్ వల్ల కానిది అమెరికా వల్ల అయ్యేది ఒక పని ఉంది!
ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరు చెప్పి ఇరాన్ లో ఉన్న అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే. అటు ఇజ్రాయెల్ కి అయినా, అటు అమెరికాకు అయినా.. ఇరాన్

# కేబినెట్‌లోకి నాగబాబు!?



◆ ముహూర్తం ఫిక్స్ - జనసేన మంత్రుల మార్పు..!?
◆ ఆషాడ మాసం తరువాత మంత్రివర్గంలోకి నాగబాబు ఎంట్రీ
◆ కూటమి సర్కార్ సామాజిక వర్గాల కూర్పు
◆ మంత్రివర్గ విస్తరణకు కసరత్తు చేస్తున్న సీఎం చంద్రబాబు

అమరావతి-నవభూమిబ్యూరో
మెగా బ్రదర్ నాగబాబు ఏపీ కేబినెట్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. గతంలో ఇచ్చిన హామీ మేరకు నాగబాబు ఏపీ మంత్రి కావటం ఖాయమైంది. ఎమ్మెల్సీ గా ఎన్నికైన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వాలని గతంలోనే నిర్ణయించారు. ఇదే సమయంలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా చర్చ జరిగింది. అయితే, సామాజిక - పార్టీ సమీకరణాలు దెబ్బ తినకుండా నాగబాబును

# జగన్ పర్యటనలో మరొకరు బలి

● సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద వైసీపీ కార్యకర్త మృతి
● జగన్ రాకతో కార్యకర్తల ఒత్తిడి పెరిగి ఊపిరి ఆడక మృతి
● ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని వృద్ధుడు మృతి
● జగన్ పర్యటనకు వందమందికి మాత్రమే పోలీసుల అనుమతి
● నిబంధనలను జగన్ ఉల్లంఘించారని కూటమి నేతల ఆరోపణ

2



**పల్నాడు-నవభూమిబ్యూరో:** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో మరో అపశృతి చోటు చేసుకుంది. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు.
అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా..

# రెచ్చిపోయిన అంబటి సోదరులు

● జగన్ పల్నాడు జిల్లా పర్యటనలో అంబటి సోదరులు హల్‌చల్
● రోడ్డుపై ఉన్న బారికేడ్లను తొలగించడంతో పాటు పోలీసులకే వార్నింగ్ ఇచ్చిన అంబటి బ్రదర్స్
● వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం

2



**పల్నాడు-నవభూమిబ్యూరో:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు

## నవ వార్త



### గోల్కొండ బోనాలు వైభవంగా నిర్వహిస్తాం..

హైదరాబాద్: ఆషాఢమాసంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభం కానున్న గోల్కొండ బోనాల ఉత్సవాలను ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహిస్తామని రవాణా శాఖామంత్రి హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం గోల్కొండ పోర్టులో జరిగిన కార్యక్రమంలో బోనాలపై పలు శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి తొలి బోనాల పండగ ప్రారంభమవుతుందని, ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి( నిధులు కేటాయించారని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రముఖ దేవాలయాల అమ్మవార్లకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పిస్తామని మంత్రి తెలిపారు. నెలరోజుల పాటు జరిగే ఈ బోనాల ఉత్సవాల్లో గోల్కొండ కోటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. వారికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చ ్ ర్ య ల ు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ శ్రీలత, గోల్కొండ బోనాల ఆలయ కమిటీ ఛైర్మన్ చంటిబాబు, ఫిష్ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, సౌత్‌వెస్టజోన్ డీసీపీ చంద్రమోహన్, తహసీల్దార్లు జ్యోతి, అహల్య, తదితరులు పాల్గొన్నారు.



## మావోలకు గట్టి దెబ్బ!

**(1వపేజీ తరువాయి)** మంది మావోయిస్టులు మృతి చెందారు. అందులో ఆంధ్ర, ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి బాకూరు వెంకటరమణ అలియాస్ గణేశ్ మృతి చెందారు. అప్పటి నుంచి మొదలు క్రమంగా ఏవోబీలో ఉద్యమం క్షీణిస్తూ వస్తున్నది. సీనియర్ నేతలు కాల్పుల్లో మృతి చెందడం, కొత్త తరం ఉద్యమంలోకి రాకపోవడంతో క్రమంగా ఉద్యమం బలహీనమైంది. గతంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఆధ్వర్యంలో ఈస్ట్ డివిజన్ కమిటీ, మల్కన్‌గిరి, కోరాపుట్ ఏరియా కమిటీ, ఏవోబీ కటాఫ్ ఏరియా కమిటీ, కోరుకొండ, పెదబయలు, గాలికొండ ఏరియా కమిటీలతో పాటు వాటి కిందన మరో ఆరు (లోకల్ గెరిల్లా స్క్వాడ్) ఎల్‌జీఎస్ దళాలుండేవి. క్రమంగా అవన్నీ పోయి ఆఖరికి ఆంధ్ర, ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ మాత్రమే మిగిలింది. దాని ద్వారానే ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కానీ గత మూడేళ్లుగా పోలీసుల నిర్బంధం పెరగడంతో ఒడిశా, ఆంధ్రాలో సైతం మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. ఈ తరుణంలో కమిటీలో ఉన్న కార్యదర్శి గాజర్ల రవి, సభ్యులైన అరుణ, అంజు సైతం పోలీసు కాల్పుల్లో మృతి చెందడంతో ఏవోబీలో ఉద్యమాన్ని ఎవరు నడిపిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

## వాహనదారులకు ఫాస్టాగ్ బిగ్ ఆఫర్

**(1వపేజీ తరువాయి)** ఇది కీలకమైన అడుగు. రూ.3 వేల ధరతో ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ పరిచయం చేస్తున్నాం. ఇది ఆగస్టు 15, 2025 నుంచి అమలులోకి వస్తుంది. ఈ పాస్ యాక్టివేషన్ తేదీ నుంచి ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుంది. ఏది ముందుగా వస్తే అది. ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్ల వంటి వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొందించాం' అని తెలిపారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.వార్షిక పాస్ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై తక్కువ ఖర్చుతో ప్రయాణం సజావుగా సాగేందుకు అనుమతిస్తుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. యాక్టివేషన్, పునరుద్ధరణ కోసం ప్రత్యేక లింక్ త్వరలో రాజ్‌మార్గ్ యాత్ర యాప్, అలాగే %ఏనాళ×, ఙీశ్రు౯% అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఏదైనా పాస్ తీసుకున్న తర్వాత యాక్టివేషన్, అప్డేషన్ వంటివి ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకోవచ్చన్నారు.

**ఇక వేగంగా ప్రయాణం**

ఈ కొత్త విధానం 60 కి.మీ పరిధిలో ఉన్న టోల్ ప్లాజాల గురించి చాలా కాలంగా ఉన్న ఫిర్యాదులను పరిష్కరిస్తుందని అభిప్రాయపడ్డారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. ఒకే, సరసమైన లావాదేవీ ద్వారా టోల్ చెల్లింపులను సులభతరం చేస్తుందన్నారు. అదేవిధంగా టోల్ ప్లాజా వద్ద వేచి ఉండే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, దీంతో రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. టోల్ ప్లాజాల వద్ద వివాదాలు కూడా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. దేశంలోని లక్షలాది మంది వాహనదారులకు ఇక వేగవంతమైన, సులభమైన ప్రయాణ అనుభవాన్ని అస్వాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వార్షిక పాస్ లక్ష్యం ఇదేనని తెలిపారు.

## ఇజ్రాయెల్ హాస్పిటల్ బంకర్‌లో జగిత్యాల వ్యక్తి మృతి..

**హైదరాబాద్-నవభూమి:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్త పరిణామాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో విద్య, ఉపాధి నిమిత్తం ఆ దేశాలకు వెళ్లిన భారతీయుల భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంది. ఈక్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వారి కోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే ఓ విషాదకర వార్త వెలుగులోకి వచ్చింది. ఉపాధి నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన జగిత్యాల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇజ్రాయెల్ ఆస్పత్రి బంకర్లో చికిత్స పొందుతూ కన్ను మూశాడని తెలిసింది. -తెలంగాణాలోని జగిత్యాలకు చెందిన 57 ఏళ్ల రెవెళ్ల రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్లో కొనసాగుతున్న సంఘర్షణల మధ్య టెల్ అవీవ్‌లోని ఆసుపత్రి బంకర్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రవీందర్.. గత రెండేళ్లుగా ఇజ్రాయెల్‌లోని ఓ నిర్మాణ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే ఆయనకు గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. ఇలా ఉండగా 20 రోజుల క్రితం రవీందర్ అస్వస్థతకు గురయ్యాడు.దీంతో ఆయనను టెల్ అవీవ్ సౌరాస్కీ మెడికల్ సెంటర్‌లో చేర్చారు. 1500 పడకల సామర్థ్యం గల ఈ ఆస్పత్రిలోని ఓ బంకర్లో ఉంచి రవీందర్‌కు చికిత్స అందించారు. అయితే ట్రీట్‌మెంట్ కొనసాగుతుండగానే.. రవీందర్ ఆస్పత్రిలోనే తుది శ్వాస విడిచారుఈ సందర్భంగా రవీందర్ కుమార్తె ఆకాంక్ష మాట్లాడుతూ.. 20 రోజుల క్రితం గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ మా నాన్న ఆస్పత్రిలో చేరారు. అక్కడ ఉన్న సేఫ్టీ బంకర్లో చికిత్స పొందుతూ.. రెండు రోజుల క్రితం అనగా జూన్ 16న ఉదయం చనిపోయారని మాకు తెలిసింది. మా నాన్న మృతదేహాన్ని స్వదేశానికి త్వరగా తీసుకురావాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరాము అని తెలిపింది. ఈ విషయం గురించి ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీమిరెడ్డిలకి తెలియజేసి.. రవీందర్ మృతదేహాన్ని త్వరగా ఇండియాకు రప్పించాలని కోరారు.ఇక ఇరాన్‌పై ఇజ్రాయేల్ దాడులతో పశ్చిమాసియాలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఆరు రోజుల క్రితం అనగా శుక్రవారం నాడు.. ఇరాన్ అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయేల్ సైన్యం దాడులు మొదలుపెట్టింది. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. ఈ క్రమంలో అగ్రరాజ్యం అమెరికా దాడులపై స్పందిస్తూ.. ఇజ్రాయెల్‌ను ప్రశంసించింది. ఇక తాజాగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో డొనల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఎక్కడ దాక్కున్నారనేదాని గురించి తమకు స్పష్టమైన సమాచారం ఉందని.. అతడిని టార్గెట్ చేయడం తమకు చాలా సులభమని అన్నారు. కానీ ప్రస్తుతానికి ఆయనను చంపే ఉద్దేశం తమకు లేదని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

## బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు

**హైదరాబాద్-నవభూమి:** బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది, బేగంపేట పోలీసులు.. విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఓ గుర్తు తెలియని దుండగుడి ఫోన్‌కాల్‌తో బేగంపేట పోలీసులు అప్రమత్తమయ్యారు.

## మెడికల్ కాలేజీల్లో వాటిని రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య కళాశాలలు, వాటి అనుబంధ బోధనాసుపత్రుల్లో వైద్య విద్య నాణ్యతను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ వైద్య సంస్థల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్, పూర్తి స్థాయి ప్రొఫెసర్ల నియామకాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ ఎ. నాగేంద్ర కుమార్ అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. తాజా ఆదేశాల ప్రకారం.. డిప్యుటేషన్లలో ఉన్న ఆయా వైద్య అధ్యాపకులు తమ అసలు పోస్టింగ్‌లకు తక్షణమే తిరిగి వెళ్లి విధుల్లో చేరాలని స్పష్టం చేయబడింది.

**ఎన్ఎంసీ హెచ్చరికలు..**

ఈ నిర్ణయం వెనుక బలమైన కారణం ఉంది. దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రమాణాలను పర్యవేక్షించే నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ), తెలంగాణలోని 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బంది కొరత వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించింది. ఈ లోపాలపై వివరణ కోరుతూ ఎన్ఎంసీ.. రాష్ట్ర హెల్త్ సెక్రటరీ, డీఎంఈలను ఈ నెల 18న స్వయంగా హాజరుకావాలని ఎ

ఈ నోటీసులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫ్యాకల్టీ అందుబాటులో లేకపోవడం వల్ల వైద్య కళాశాలల గుర్తింపునకు ప్రమాదం ఏర్పడుతుంది. సీట్ల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఈ కీలక సమావేశానికి ముందు, లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం ఈ డిప్యుటేషన్ల రద్దు నిర్ణయాన్ని తీసుకుంది. డిప్యుటేషన్లలో ఉన్న 38 మంది అసిస్టెంట్, అసోసియేట్, పూర్తి స్థాయి ప్రొఫెసర్లు ఈ ఉత్తర్వుల పరిధిలోకి వస్తారు. గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ, రిమ్స్ (ఆదిలాబాద్), నిజామాబాద్, మహేశ్వరం, యాదాద్రి, వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలు మినహా.. మిగిలిన 26 కళాశాలలు ఎన్ఎంసీ లేవనెత్తిన సమస్యలకు తక్షణమే స్పందించాలి.

అమలు తీరు..డీఎంఈ డాక్టర్ నాగేంద్ర కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల్లో, ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, ఎలాంటి జాప్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లను హెచ్చరించారు. అమలుకు సంబంధించిన నివేదికను వెంటనే డీఎంఈ కార్యాలయానికి పంపాలని కూడా సూచించారు. ఈ కఠినమైన ఆదేశాలు వైద్య విద్య ప్రమాణాలను నిలబెట్టడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తాయి. డిప్యుటేషన్లలో ఉన్న అధ్యాపకులు తిరిగి తమ అసలు పోస్టింగ్‌లకు రావడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన లభిస్తుంది. బోధనాసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య విద్యను విస్తరించడంలో భాగంగా అనేక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించారు. అయితే.. వీటిలో బోధనా సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలు తరచుగా ఎదురవుతుంటాయి. ఎన్ఎంసీ వంటి నియంత్రణ సంస్థల ఆడిట్‌లు ఈ లోపాలను వెలుగులోకి తెస్తాయి. ప్రభుత్వం ఇప్పుడు ఈ సమస్యలను పరిష్కరించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇది వైద్య విద్య నాణ్యతను పెంచడంతో పాటు, రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులోకి రావడానికి దోహదపడుతుంది. ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో రాష్ట్ర వైద్య రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయి.

## సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు

- ప్రతిష్ఠాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక
- మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం
- ఈ నెల 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రదానం
- సంస్థ సీఎండీ బలరామ్ హర్షం



**కొత్తగూడెం జూన్ 18 నవభూమి ప్రతినిధి:** సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్ఠాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది.

2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23 న సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు.

ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్లు కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు, కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం తప్పదు

**(1వపేజీ తరువాయి)** దేశాధినేతలతో ఫలవంతమైన చర్చలు జరిపారు. ముఖ్యంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రా న్, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్, ఇటాలియన్ ప్రధాని జార్జియా మెలోని, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌లతో కూడా సమావేశం అయ్యా రు. వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి కలిసి పని చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. ముఖ్యం గా భారత్-కెనడా మధ్య సంబంధాల సాధారణీకరణకు కృషి చేస్తూ.. దౌత్య, వాణిజ్య సేవలను మెరుగు పరిచేందుకు కొత్త హైకమిషనర్లను నియమించడానికి రెండు దేశాలు అంగీకరించాయి. ఇది ఇరు దేశాల మధ్య ఇటీవలి కాలంలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయ పడుతుందని అంతా భావిస్తు_న్నారు. ప్రధాని మోదీ ప్రసంగం జీ-7 దేశాలపై ఉగ్రవాదంపై మరింత కఠినంగా వ్యవహరించాలనే ఒత్తిడిని పెంచింది.

**విమాన ప్రమాదంలో ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యార్థులు ఏం చేశారంటే?**

మరోవైపు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై స్పందించారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు కూడా పెట్టారు. అందులోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ప్రధానమంత్రి వివరించారని అన్నారు. భయంకరమైన పహల్గాం ఉగ్రదాడిని ఖండించినందుకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ చర్యను వేగవంతం చేయాలని వివరించినట్లు వెల్లడించారు.

## మూడో ప్రపంచ యుద్ధం!?

**(1వపేజీ తరువాయి)** అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే ప్రధాన లక్ష్యం. ఇందులో యుద్ధం గెలవడం, ఓడటం అనే విషయాల సంగతి తర్వాత. ఈ సమయంలో ఇజ్రాయెల్ వల్ల కానిది అమెరికా వల్ల అయ్యేది ఒక పని ఉంది! అదే... ఇరాన్ లోని కీలక అణు శుద్ధి కేంద్రమైన "ఫోర్డో"ను ధ్వంసం చేయడం. అయితే.. అది భూమికి చాలా లోతున అత్యంత పటిష్టంగా నిర్మించబడి ఉంది. దీంతో.. దీన్నీ ధ్వంసం చేయడం అంత ఈజీ కాదని.. ప్రస్తుతం ఇజ్రాయెల్ వల్ల కూడా కాకపోవచ్చని అంటున్నారు. ఈ సమయంలో యూఎస్ ఎంట్రీ మేన్డేట్రీ అని చెబుతున్నారు. అందుకు ఓ బలమైన కారణం ఉంది. రూ.5 లక్షలు ఇచ్చిన సీఎం భూ ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఏ క్షిపణులు అయినా ధ్వంసం చేస్తాయి కానీ... భూ ఉపరితలం నుంచి బాగా లోతుకు చొచ్చుకెళ్లి మరీ ధ్వంసం చేయడానికి ఉపయోగించేవే బంకర్ బస్టర్ బాంబులు. ఈ క్రమంలో అమెరికా వద్ద ప్రస్తుతం జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబు ఉంది. ఈ బాంబులు ఒక్కొక్కటి 13,600 కిలోల బరువుంటాయి. దీంతో.. వీటితో యూఎస్ ఎంట్రీ కన్ఫాం అన్ని అంటున్నారు. ఇరాన్ తో అంత ఈజీ కాదు!: ఇజ్రాయెల్ క్షిపణులు ఇరాన్ లో అణు స్థావరాలను ధ్వంసం చేస్తూనే ఉంది. ఈ సమయంలో అమెరికా ఎంట్రీ కూడా ఉండొచ్చని అంటున్నారు. అయితే.. ఈ యుద్ధంలోకి నేరుగా అమెరికా ఎంట్రీ ఇస్తే.. ఇరాన్ తో అగ్రరాజ్యానికి కొన్ని ముప్పులు ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు. ఇందులో భాగంగా... అటు యుద్ధ నౌకలతో పాటు పశ్చిమాసియాలోని పలు దేశాల్లో ఉన్న అమెరికా సైన్యం ఇబ్బందుల్లో పడుతుందని అంటున్నారు. వాస్తవానికి అమెరికా దాదాపు మూడు డజన్ల రీఫ్యూయిలింగ్ ట్యాంకర్లను ఇప్పటికే ఐరోపా దేశాలకు చేర్చింది. ఈ పరిస్థితుల్లో అమెరికాపై ప్రతిదాడి చేయాలంటే ఇరాన్ తన క్షిపణులను సుమారు 10,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించేలా ప్రయోగించాలి. కానీ.. అంత సామర్థ్యం ఉన్న మిసైల్స్ ఇరాన్ వద్ద లేవు. అయితే దీనికి ప్రత్యామ్నాయ వ్యూహం ఇరాన్ వద్ద ఉందని.. అదే అమెరికాకు చెక్ మేట్ అని చెబుతున్నారు. ఇందులో భాగంగా... ఇరాన్ కు మద్దతు ఉన్న హూతీలు.. ఇరాక్, సిరియాలోని సాయుధ ముఠాలు ఎర్ర సముద్రంలోని అమెరికా నౌకలపై దాడులు ప్రారంభించే అవకాశం ఉందని అంటున్నారు. ఆ పరిస్థితుల్లో ఇరాన్ కూడా హర్మూజ్ జలసంధిలో అండర్ వాటర్ మైన్స్ ను పెట్టే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దీంతో ఇప్పటికే పర్షియన్ గల్ఫ్ లో స్థావరాల వద్ద ఉన్న అమెరికా యుద్ధ నౌకలు బయటకు వెళ్లే వీల్లేకుండా ఇరుక్కుపోతాయి. ఇదే సమయంలో... ఇరాక్, యూఏఈ, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతార్ లో ఉన్న సుమారు 40,000 మంది అమెరికా మిలిటరీ సిబ్బంది ప్రమాదంలో పడతారని చెబుతున్నారు. వీరిపై ఇరాన్ కు సపోర్ట్ చేసే ముఠాలు విరుచుకుపడొచ్చని అంటున్నారు. అయితే...ఈ పరిస్థితులు అన్నీ అమెరికాకు తెలియనివి కావు. అయినప్పటికీ అగ్రరాజ్యం రంగంలోకి దిగితే... కచ్చితంగా మూడో ప్రపంచ యుద్ధానికి తెర లేచినట్లే కన్ ఫాం చేసుకోవచ్చని అంటున్నారు పరిశీలకులు.

## కేబినెట్‌లోకి నాగబాబు!?

**(1వపేజీ తరువాయి)** మంత్రివర్గంలోకి తీసుకునే కొన్ని కీలక నిర్ణయాలు తప్పవని తెలుస్తోంది. అందులో భాగంగా కొత్త ఫార్ములా అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కీలక పరిణామాలు నాగబాబు 2024 ఎన్నికల సమయంలో అనకాపల్లి ఎంపీగా.. ఆ తరువాత రాజ్యసభకు పంపేలా తొలుత పవన్ భావించారు. అయితే, పొత్తుల లెక్కల్లో భాగంగా ఎంపీ సీటు.. రాజ్యసభ స్థానం రెండు నాగబాబుకు దక్కలేదు. దీంతో, ఏపీ మంత్రివర్గంలో నాగబాబుకు అవకాశం ఇవ్వనున్నట్లుగా నేరుగా చంద్రబాబు ప్రకటించారు. ఆ తరువాత నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. అయితే, నాగబాబును మంత్రి చేయటం ద్వారా పవన్ తన కుటుంబ సభ్యులకే ప్రాధాన్యత ఇచ్చారని.. ఒకే వర్గానికి జనసేన నుంచి మూడు మంత్రి పదవులు ఇచ్చినట్లు అవుతుందనే చర్చ తెర మీదకు వచ్చింది. దీనిని పవన్ తొలుత సమర్థించుకున్నా.. ఆ తరువాత పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. రాజకీయంగా విమర్శకుల అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారు. ముహూర్తం ఫిక్స్ నాగబాబును మంత్రిని చేసేందుకు దాదాపు ముహూర్తం ఖరారైంది. ఆషాఢ మాసం తరువాత మంత్రివర్గంలోకి నాగబాబు ఎంట్రీ ఉండేలా నిర్ణయించారు. జూలై చివరి వారంలోనే స్వల్ప ప్రక్షాళనతో నాగబాబుకు మంత్రి పదవి దక్కేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. అందులో భాగంగా జనసేన నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు. అందులో బీసీ, ఎస్సీ వర్గాలకు అవకాశం ఇవ్వకపోవటం పైన చర్చ జరుగుతోంది. ఇప్పుడు నాగబాబుకు ఇవ్వటం ద్వారా మరోసారి కాపు వర్గానికే పార్టీలో పదవులు ఇస్తున్నారనే చర్చకు అవకాశం వస్తుంది. దీంతో, కొత్త ఫార్ములా పైన చర్చ చేస్తున్నట్లు పార్టీ నేతల సమాచారం.

## జగన్ పర్యటనలో మరొకరు బలి

**(1వపేజీ తరువాయి)** చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రెచ్చిపోయిన అంబటి సోదరులు

**(1వపేజీ తరువాయి)** దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు.కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు.జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## కొడాలి అరెస్టు.. ?

**(1వపేజీ తరువాయి)** మాజీ మంత్రి కొడాలి నానిని కలకత్తాలో అరెస్టు చేశారన్న ప్రచారం జోరందుకుంది. బుధవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఈ న్యూసే వైరల్ అవుతోంది.ఏపీ లిక్కర్ స్కాంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారన్న సమాచారంతో వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతుండగా, వారిని మరింత కంగారు పెట్టే వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైసీపీకి చెందిన కీలక నేత, ఫైర్ బ్రాండ్, కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెయిన్ టార్గెట్ అయిన మాజీ మంత్రి కొడాలి నానిని కలకత్తాలో అరెస్టు చేశారన్న ప్రచారం జోరందుకుంది. బుధవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఈ న్యూసే వైరల్ అవుతోంది. లుకౌట్ నోటీసులు ఉండటంతో ఆయన విదేశాలకు వెళ్లే ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారని, ఏపీ పోలీసులకు సమాచారమిచ్చారని అంటున్నారు. అయితే ఈ ప్రచారం నిజమని ఇంతవరకు పోలీసులు నిర్ధారించలేదు. కానీ, సోషల్ మీడియాలో మాత్రం తెగ వైరల్ అవుతోంది.

## డిజిటల్ భద్రత పటిష్టం

**(1వపేజీ తరువాయి)** గమ్యస్థానంగా మారుతోందని.. దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం ఉద్ఘాటించారు. సుస్థిరమైన ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. ఈ లక్ష్యాలను సాధించడానికి పటిష్టమైన డిజిటల్ భద్రతా మౌలిక సదుపాయాలు అవసరం కానున్నాయి.

**తెలంగాణ రైజింగ్..**

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచుతుందని వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఇది స్పష్టం చేస్తుంది.

ప్రభుత్వ పాలనలో నూతన ఆవిష్కరణలు, విధాన సంస్కరణలను తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
బుధవారం
18 । జూన్ । 2025



## సేవింగ్స్ అకౌంట్‌లో మీ డబ్బు ఉందా.. అయితే మీరీ విషయాలు తప్పక తెలుసుకోవాలి

**న్యూఢిల్లీ-నవభూమి:** చాలా మందికి బ్యాంక్ అంటే ముందుగా గుర్తొచ్చేది సేవింగ్స్ అకౌంట్‌యే. ఈ అకౌంట్‌లో జనాలు తమ డబ్బును దాచుకుంటూ ఉంటారు. అయితే, సేవింగ్స్ అకౌంట్‌పై వడ్డీ రేట్లు ఇటీవల కాలంలో తగ్గుతున్నాయి. అనేక బ్యాంకుల్లో రేట్లు 3 శాతం లోపే ఉంటున్నాయి. దీనికి తోడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతున్న నేపథ్యంలో సేవింగ్స్ ఖాతాలోని డబ్బు విలువ తరిగిపోతోంది. కాబట్టి, ఆర్థిక భద్రత కోసం జనాలు కొన్ని జాగ్రత్తలు తీసుకోకతప్పదని ఫైనాన్షియల్ ప్లానర్స్ చెబుతున్నారు.నిపుణులు చెప్పే దాని ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్‌ను రోజువారీ ఆర్థిక కార్యకలాపాలకు మాత్రమే



వినియోగించుకోవాలి. రెండు నెలల అవసరాలకు సరిపడా డబ్బును సేవింగ్స్ అకౌంట్‌లో పెట్టాలి. అదనపు డబ్బును ఇతర ఆదాయ మార్గాల్లోకి మళ్లించాలి. ఏడాది లోపు ఉపసంహరించుకునే పెట్టుబడుల కోసం లిక్విడ్ ప్లస్ ఫండ్స్, ఆర్బిట్రేజ్ ఫండ్స్‌ను ఎంచుకోవాలి. వీటిల్లో లిక్విడిటీ ఎక్కువ. సులభంగా డబ్బును వెనక్కు తీసుకోవచ్చు. ఈ ఫండ్స్ డెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లోకి పెట్టుబడులను మళ్లిస్తాయి. ఇక స్టాక్ మార్కెట్స్‌లో ధరల మార్పుల ఆధారంగా ఆర్బిట్రేజ్ ఫండ్స్ పనిచేస్తాయి. స్థిరమైన రాబడులు, పరిమితమైన రిస్క్ ఈ ఫండ్స్ ప్రత్యేకతలు.

## మిడిల్ ఈస్ట్ అగ్ని రేఖల మధ్య జీవితం

పశ్చిమాసియా అనేది అగ్నిపర్వతాల మీద నడుస్తున్నట్టు ఉంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తాజా ఉద్రిక్తతలు, ఇప్పటికే రక్తసిక్తమైన గాజా భూభాగాన్ని మరింత నాశనానికి లోను చేస్తున్నాయి. బాంబుల శబ్దాలు అక్కడ జీవితాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. శత్రుత్వానికి చరమ గీతం వినిపించాల్సిన ప్రాంతాల్లో, మళ్లీ శత్రుత్వమే పరిపాలిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి దొరకడం అంత ఈజీ కాదు, కానీ మానవతా విలువల కోణంలో చూస్తే, అది అత్యవసరం.ఈ యుద్ధాల్లో బలయ్యే వారు ప్రభుత్వాలు కారు, సామాన్య ప్రజలే. పిల్లల పాఠశాలలు శిధిలమవుతున్నాయి, హాస్పిటల్స్ లక్ష్యంగా మారుతున్నాయి. ఓ తల్లి తన బిడ్డ చేతుల్లో చనిపోవడం చూసే కన్నీరు %-% ఎటువంటి రాజకీయ, భద్రతా వ్యూహాన్ని సమర్థించదు. మనం మనిషిగా ఎదిగామంటే ఇలాంటి సంఘటనల్ని అంగీకరించకూడదు. యుద్ధంలో ఓడిపోయే మొదటి శబ్దం మనసు.

**చమురు ధరలు మరో ప్రపంచ సంక్షోభానికి నాంది?**

ఈ ప్రాంతంలో జరుగుతున్న దాడులు కేవలం సైనికంగా కాదు, ఆర్థికంగా కూడా ప్రపంచాన్ని ఊగిస్తాయి. చమురు క్షేత్రాలపై దాడులు వాణిజ్యరంగాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రపంచ చమురు ధరలు పెరగడం అనేది ఇప్పటికే ద్రవ్యోల్బణంతో బాధపడుతున్న దేశాలకు మళ్లీ ఆర్థిక భారం. భారత్ వంటి దేశాలకు ఇది ఇంధన వ్యయాల్లో పెరుగుదల రూపంలో ప్రత్యక్షంగా బాదుతుంది. చమురుపై ఆధారపడే ప్రపంచం ఇలా మంటల్లో చిక్కుకుపోవడాన్ని ఏ రంగమూ తట్టుకోలేదు.శాంతి కోసం ఏర్పాటైన ఐక్యరాజ్య సమితి ప్రకటనలకే పరిమితమవుతుందా? ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం వంటి అంశాల్లో అది కలగజేసుకోలేకపోవడం ప్రపంచానికి పెద్ద నష్టమే. బలమైన శాంతి వ్యవస్థ లేకుండా ప్రపంచం మళ్లీ మూడో యుద్ధపు అంచులకే చేరుకుంటోంది. చిన్నారులను సంరక్షించాల్సిన సంస్థలు, దేశాధినేతలు చేతులెత్తేస్తే భవిష్యత్ మరింత గందరగోళంగా మారుతుంది.పశ్చిమాసియాలో పునరావృతమవుతున్న యుద్ధాలు శాశ్వత పరిష్కారాల ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాయి. ప్రాంతీయ శాంతి ఒప్పందాలు, నిష్పాక్షిక చర్చలు, నమ్మదగిన మధ్యవర్తిత్వంతో మాత్రమే ఇలాంటి సమస్యలకు ముగింపు దొరుకుతుంది. అణు ఆయుధాలను నిషేధించడంలో, చిన్నారులకు విద్య, ఆరోగ్యం అందించడంలో దేశాల మధ్య సమగ్రత అవసరం. లేదంటే ప్రతి తరం ఇదే గాథను రక్తం తడిచిన పాఠంగా చదవాల్సి వస్తుంది.

యుద్ధం కన్నా మానవతా విలువలే గొప్పవా?గాజాలో విరామం లేకుండా పడుతున్న బాంబుల మధ్య అల్లాడుతున్న చిన్నాళ్ల కేకలు, ఇరాన్ నగరాల్లో నిద్రలేని రాత్రులు... ఇవి మానవత్వానికి మిగిలిన మిగులు ప్రశ్నలు. యుద్ధంలో విజయం సాధించేది ఎవరు? దేశాలా? నాయకులా? కాదండి, ఓటమి చెందేది ఎప్పుడూ సామాన్య ప్రజలే. ఓ తల్లి తన బిడ్డను కోల్పోవడాన్ని ఏమి తోలగించగలదు? ఓ విద్యార్థి తన పాఠశాల శిధిలాల కింద చనిపోవడం ఏ న్యాయబద్ధతకీ లోబడదు. ఈ ప్రశ్నలు సంభావ్య నేతలకు కాదు - మనిషిగా మన మనసుకే వేయాల్సినవి.యుద్ధాల మచ్చలతో భవిష్యత్తు బలైపోతోందా?ఈ దాడులు కేవలం భౌగోళికంగా కాదు - భవిష్యత్తుపై మచ్చలు వేసేలా ఉన్నాయి. తండ్రిని కోల్పోయిన బిడ్డకు వచ్చిన ఆవేశం రేపటి తీవ్రవాదానికి బీజం వేయవచ్చు. పాఠశాలలకు బదులుగా శరణార్థ శిబిరాలు గమ్యంగా మారినప్పుడు, అవి అభివృద్ధికి కాక, అసహనానికి కేంద్రమవుతాయి. ప్రపంచం ఎంత ఆధునికమైందన్నా, ఒక చిన్నారి పెనుసాయుధాల మధ్య పెరిగే వాతావరణం, మానవాళి తలపెట్టిన పురోగతిని వెనక్కి లాగుతుంది. ఇది కేవలం పశ్చిమాసియా సమస్య కాదు మానవాళికి వార్నింగ్.మధ్యప్రాచ్యంలో శాంతి అంటే అశాశ్వతతేనా?పశ్చిమాసియా లేదా మధ్యప్రాచ్యం నిండి సైనిక సంఘర్షణలకు కేంద్రబిందువుగా మారిపోయింది. ఇజ్రాయెల్-పాలస్తీన్, సిరియా యుద్ధం, ఇరాక్‌పై అమెరికా దాడులు, యెమెన్‌లో హౌతీ తిరుగుబాటులు... ఈ ఘర్షణలు కేవలం భూభాగాల విషయంలో కాదు మత, వర్గ, రాజకీయ, ఆర్థిక విభేదాల మేళవింపే. ఇటీవలి ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణ కూడా ఇదే విభేదాల నిర్మితి. శాంతి ఒప్పందాలు చేస్తూ, మరోవైపు ఆయుధాల పోటీ కొనసాగించడం ఈ ప్రాంత రాజకీయాల సాంప్రదాయం. దీన్ని దృష్టిలో ఉంచుకుంటే శాశ్వత శాంతి సాధన యధార్థంగా సాధ్యమవుతుందా అనే అనుమానం తలెత్తుతుంది.ఈ సంక్షోభం మానవీయ దృక్పథంతో చూసే యూనెస్కో, యూనిసెఫ్, రెడ్‌క్రాస్ వంటి సంస్థలు తప్ప, రాజకీయంగా ప్రభావవంతమైన దేశాల నిష్క్రియ నిశ్చలంగా ఉంది. ఐక్యరాజ్య సమితి శాంతి లక్ష్యాలు బోధించగలిగినా, అమలు పరంగా అది బలహీనంగా మారిన వాస్తవాన్ని ఈ యుద్ధం మరోసారి చాటిచెప్పింది. అణుశస్త్రాలపై ద్వంద్వ ధోరణులు, బహుళ ధ్రువ రాజకీయాలు, ఆయుధ వ్యాపారాల్లో ఉన్న దేశాల స్వార్థకామితలు - ఇవే యుద్ధాల వేడి చల్లారకుండా చేస్తున్నాయి. అంతర్జాతీయ రాజకీయాలు మానవ హక్కుల కన్నా, ఆయుధాల మునాదాలపై కేంద్రీకృతమవుతున్నాయి. ఈ దృష్టికోణం మారకుండా శాంతి ఏ మాత్రం సాధ్యపడదని చెప్పడం అతిశయోక్తి కాదు.పశ్చిమాసియాలో అనైక్యతకు ప్రతిబింబంలా ప్రపంచ స్పందన కూడా మిశ్రమంగా ఉంది. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో అమెరికా, బ్రిటన్ తమ యుద్ధనౌకలను, సైన్యాలను పశ్చిమాసియాలో మోహరిస్తున్నట్టు వచ్చిన వార్తలతో మూడో ప్రపంచ యుద్ధం అనివార్యమా అనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. తర్వాత అమెరికా తనకు ఈ యుద్ధంతో ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టం చేయడం వేరే విషయం. అయితే సర్వం నాశనమయ్యే వరకు వేచిచూడకుండా సత్వరమే ఇరాన్ ఒప్పందానికి రావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. ఇజ్రాయెల్ దగ్గర అమెరికాలో తయారైన ప్రమాదకరమైన ఆయుధాలు ఉన్నాయని చెప్పడం పరోక్ష హెచ్చరికలకు దిగడమే అవుతుంది. రెండు దేశాలతో సన్నిహిత సంబంధాలున్న భారత్ ఆచితూచి స్పందించాల్సి వస్తున్నది. రష్యా, చైనాలతో కూడిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ జారీచేసిన ప్రకటన నుంచి భారత్ వైదొలగడం రెండు వైరిపక్షాలతో సమానదూరం పాటించాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నది.ఇప్పటివరకైతే ఇరుపక్షాలూ వెనుకకు తగ్గుతున్న సూచనలు కనిపించడం లేదు. ఇలాంటి యుద్ధాలను నివారించేందుకు ఏర్పడిన ఐక్యరాజ్య సమితి క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయి ప్రకటనలకే పరిమితమైపోయిన దుస్థితి. మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ పట్ల అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అనుసరిస్తున్న ద్వంద్వవైఖరి అణువివక్షకు దారితీస్తున్నది. ఈ చిక్కు సమస్యలు ప్రపంచాన్ని పదేపదే ప్రమాదం అంచులకు తీసుకువెళు తున్నాయి. సంపూర్ణ అణు నిరాయుధీకరణ సాధించి, సమితిని బలోపేతం చేయడం ఒక్కటే దీనంతటికీ సరైన పరిష్కారం.

# పీడిత ప్రజల ముద్దుబిడ్డ రాయిన వీరయ్య

### కామ్రేడ్ రాయిని వీరయ్యని స్మరిస్తూ వ్యాసం



ప్రముఖ మార్క్సిస్టు- లెనినిస్టు నాయకుడు, ప్రకాశం జిల్లా గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు, కామ్రేడ్ రాయిని వీరయ్య గారు 22- 6 -2000 న రైతాంగ సమస్యలపై గుంటూరు పొగాకు బోర్డు కు వచ్చి గుంటూరులో అకస్మాత్తుగా చనిపోయారు. ప్రకాశం జిల్లా జె. పంగులూరు మండలం, చందలూరు గ్రామంలో 1935వ సంవత్సరములో రాయిని కేశవయ్య , రత్తమ్మ దంపతులకు కామ్రేడ్ రాయిని వీరయ్య గారు జన్మించారు. దుద్దుకూరు హైస్కూల్ లో 1956 లో ఎస్.ఎస్. ఎల్. సి వరకు చదివి సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేశారు. విద్యార్థిగానే కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితుడై పీడిత ప్రజా విముక్తికై పోరాడారు. కొద్దికాలం మిలటరీ లో పనిచేసి, దాన్ని విరమించుకొని వచ్చి 1959లో భూలక్ష్మి గారిని వివాహం చేసుకున్నారు.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం పొందిన కామ్రేడ్ రాయిని వీరయ్య కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన వివిధ చీలికల్లో సిపిఐ( ఎం.ఎల్) వైపు నిలిచారు. ఆయన అంతిమ శ్వాస విడిచే నాటికి కామ్రేడ్ కొల్లా వెంకయ్య నాయకత్వానగల ఎమ్.ఎల్ కమిటీ( ఆంధ్ర ప్రదేశ్) లో ముఖ్య నాయకులు. మార్క్సిజం- లెనినిజం -మావో ఆలోచనా విధానం వెలుగులో భారతదేశ పీడత ప్రజల విముక్తి, దున్నేవానికి భూమి సాధ్యమని మనసారా నమ్మిన కార్యకర్త ఆయన .కామ్రేడ్ కొల్లా వెంకయ్య గారి నాయకత్వాన



మార్క్సిస్టు- లెనినిస్టు పార్టీలను ,గ్రూపులను ఐక్యం చేయుట కొరకు జరిపిన కృషిలో కామ్రేడ్ షేక్ బుడే, దేవతోటి నాగయ్య, కొల్లిపర వెంకటేశ్వరరావు, దామా చెంచయ్య, ఈదుల వెంకయ్య, దాసరి అంకమ్మ ,అత్తోటి పీటర్ మొదలగు కామ్రేడ్స్ తో కలిసి పని చేసిన వారిలో రాయిని వీరయ్య ప్రముఖులు .నిరంతరం ప్రజల సమస్యలను అధ్యయనం చేస్తూ వాటి పరిష్కారానికై వివిధ గ్రామాలకు వెళ్లి, నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ పోరాట ఆందోళనలు రూపు దిద్దిటంలో ఆయన ముందుండేవారు. 1980లో ప్రకాశం జిల్లా, గుంటూరు జిల్లాలలో గ్రామీణ పేదల సంఘ నిర్మాణానికి అమరుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్య గారి నాయకత్వాన్ని నడుం కట్టారు.వ్యవసాయ విప్లవం ,దున్నేవానికి భూమి లక్ష్య సాధనలో వివిధ గ్రామాలకు వెళ్లి బంజరు, సీలింగు, దేవాదాయ, ధర్మాదాయ భూములపై పేద ప్రజలను కదిలించి పోరాట ఆందోళనలు రూపుదిద్దటంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు.

ప్రకాశం జిల్లాలో చెందలూరు కోనంకి, కొనికి, జె.పంగులూరు, సంతరావూరు, బయట మంజులూరు, కొండ మంజులూరు, ఇనగల్లు తదితర గ్రామాల్లోనూ గుంటూరు జిల్లాలో నిజాంపట్నం, కొండపాటూరు, ఈతేరు, రేటూరు కొప్పుకొండ ,అగ్నిగుండాల తదితర గ్రామాల్లో పేదలకు భూములు దఖలుపరచడంలో మాత్రమే కాకుండా ఆయా గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు విశేష కృషి చేసి సాగునీరును ఆ భూములకు వచ్చేందుకు పోరాడారు .వివిధ గ్రామాల్లో ఇల్లులేని నిరుపేదలకు నివేశ స్థలాల కొరకు నాయకత్వం వహించి పోరాడారు. చందలూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా కృషి చేశారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడుపుతూ వివిధ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

విద్యార్థి దశ నుండి చందలూరు పరిసర గ్రామాలలో వ్యవసాయ రైతు, కూలీలకు అండగా ఉండి కూలి రేట్ల పెంపు కొరకు ,బంజరు మీనా, కుంట ,పోరంబోకు, మాన్యం భూములు పేద ప్రజలకు చెందాలని సంఘాలను ఏర్పాటు చేసి పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించారు. చందలూరులో అంటరాని తనం, సాంఘిక దురాచారులకు వ్యతిరేకంగా భూ పోరాటాలలో కీలక పాత్ర పోషి పోషించి రిజిస్టర్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీని అన్ని కులాల పేదవారితో 1969లో సంఘంగా స్థాపించారు. ఆ సంఘ స్థాపనలో కామ్రేడ్ వీరయ్య గారు కీలకపాత్ర పోషించాడు. ఒక వైపు సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలతో మమేకమై ఆదర్శవంతంగా జీవించారు. చందలూరు గ్రామాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి కేంద్రంగా ఉంచటంలో కామ్రేడ్ వీరయ్య విశేష కృషి చేశారు. రైతాంగ సమస్యలపై వివిధ ఆందోళనలు నిర్వహించారు. సాగరు ముంపు సమస్యలపై పనిచేశారు.

అమరజీవి ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్యతో కలిసి మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచనా విధానం వెలుగులో కమ్యూనిస్టు విప్లవకారుల సూత్రబద్ధమైన ఐక్యత కొరకు కృషి చేశారు. బ్లడ్ షుగర్ ,బీపీ,అనారోగ్యం ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ వాటిని సైతం లెక్కచేయక దృఢమైన విప్లవ దీక్షతో ,పట్టుదలతో విప్లవోద్యమంలో వివిధ బాధ్యత నిర్వహిస్తూ అమరులైనారు. 2000 సంవత్సరం జూన్ నెల 22వ తేదీన పొగాకు రైతాంగ సమస్యలపై జరుగుతున్న ఆందోళనలో భాగస్వామిగా గుంటూరు టుబాకో బోర్డు కు వచ్చి అమరులైన ఆ కామ్రేడ్ చూపిన విప్లవదీక్ష , పట్టుదల తోటి కార్యకర్తలు, ఆచరణలో చూసిన పేద ప్రజానీకం ప్రజలు మరువలేరు. కామ్రేడ్ రాయిని వీరయ్య గారి స్మారకార్థం పేద ప్రజలు చందలూరు గ్రామ నడిబొడ్డున స్మారక స్థూపం నిర్మించుకున్నారు.

**మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు,**
**సిపిఐ సెల్: 82477 28296**

# బడి గడప తట్టలేక పోతున్న బాల్యం

వేల పాటలు, వందల కథలు చిన్నారుల భవితపై కలలుగా ఊగిసలాడతాయి. కానీ భవిష్యత్తు అని పిలిచే బాల్యం ఈ రోజుల్లో చదువుకు దూరమవుతుంటే ఆ కలలు ఎండిపోతున్నా యనిపిస్తోంది. కబుర్లు చెప్పే వయసులో కష్టాలు కబళిస్తున్నాయి. ముద్దు ముద్దుగా బడిలో అడుగుపెట్టాల్సిన వయస్సులో బడి బయటే జ్ఞాపకాలూ బాధలూ ఆ బాల్యం భరించాల్సి వస్తోంది.

బడి చేరని వయసు గణాంకాల వెనుక గళాలు

6 నుంచి 17 ఏళ్ల వయస్సు పిల్లలు బడికి చేరాలి ఎ ఇది నిబంధన మాత్రమే కాదు, పిల్లల హక్కు. అయినా 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 27.2 కోట్ల మంది పిల్లలు చదువుకు దూరమయ్యారని యునెస్కో జెమ్ నివేదిక పేర్కొనడం తీవ్రమైన హెచ్చరిక. ఇది గత ఏడాదితో పోలిస్తే 3.1 శాతం పెరుగుదల. ప్రాథమిక స్థాయిలో 7.8 కోట్లు (11%), దిగువ సెకండరీ స్థాయిలో 6.4 కోట్లు (15%), ఎగువ సెకండరీలో 13 కోట్లు (31%) అంటే, చదువు మానేసినవారు ఏ దశలోనూ తక్కువే కాదన్నమాట.

ఎందుకు చదవలేరు?

పిల్లలు చదవలేకపోవడానికి కారణాలవల్ల జాబితా చిన్నది కాదు.పేదరికం,రాజకీయ అస్థిరత,లింగ వివక్ష,వసతుల లేమి

నిరుద్యోగిత భయం

ఇవి అన్ని కలిపి మానవ హక్కులపై జరుగుతున్న మౌనమైన దాడులుగా భావించాలి. గాజా వంటి ఘర్షణాత్మక ప్రాంతాల్లో గణాంకాలే దొరకడం కష్టమైతే, అఫ్గానిస్థాన్‌లో బాలికలు బడికి వెళ్లకుండా తాలిబన్ నిషేధం విధించడమేం గమనించదగిన దారుణం.విద్య లేకుండా అభివృద్ధి లేదు

2030 నాటికి కింద చదువులందరికి లభ్యమయ్యేలా చేయాలన్న లక్ష్యం ఉంది. కానీ ఇప్పటి స్థితిగతుల ప్రకారం 7.5 కోట్ల బాల్యాలు ఆ వెలుగు చూసే అవకాశం కోల్పోతున్నాయి. ఇది మనిషిగా మిగిలిన మనం, మన సమాజం ఎదుర్కోవాల్సిన నైతిక ఓటమి.

భారత పరిస్థితి ఆశలు కలగలిసిన చీకట్లు

భారత్ -4లో కొంత పురోగతి సాధించినా, అసమానతలు ఎరుక పెట్టిస్తున్నాయి. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం, అర్హత కలిగిన టీచర్ల నియామకం వంటి అంశాల్లో అభివృద్ధి కనిపించినా, మొదటి దశ శిశు విద్య, పిల్లల్లో పఠన నైపుణ్యాల పరంగా వెనుకబడుతున్నాం.చదువు - ఎప్పటికీ ఒక బేసిక్ హక్కు

ఈ కంప్యూటర్, కృత్రిమ మేధా యుగంలో, అత్యాధునిక ఆయుధాలతో లక్ష్యాలను ఛేదించగల



సామర్థ్యం ఉన్నప్పుడు ఎ ఓ చిన్నారి కలను చదువుగా తీర్చలేని పరిస్థితి దౌర్భాగ్యం. ఇది మన హృదయాన్ని ద్రవించవలసిన ఘర్షణ కాదు, పోరాటానికి పురిటిగొడ్డలి అవ్వాలి.చివరగా - చిన్నారి చేతిలో కలం ఉండాలి, కూలికొరుగు కాదు

పిల్లలు బడి వెళ్లాలి ఎ ఇది అనుకున్నది కాదు, సాధించవలసినది. ఎలాంటి భేదభావం లేకుండా, చదువే మన దేశం భవితవైభవానికి పునాది. గడచిన కాలపు తప్పులు తిరిగి పునరావృతం కాకుండా చూడాలి. కాబట్టి విద్యపై పెట్టే ఖర్చు ఖర్చుకాదు%ౌ% మనిషిగా మిగిలే ప్రయత్నం!

**చదువుకు దూరంగా చిన్నారులు**

బడి బయటే బాల్యం బండబారిపోతున్నది. ఆట పాటల్లో, చదువు సంధ్యల్లో మునిగితేలాల్సిన పిల్లలు ఏదో ఒక కారణంతో పలకాబలపానికి దూరమైపోతున్నారు. బడికి వెళ్లాల్సిన బాల్యానికి 6 నుంచి 17 సంవత్సరాల వయసును కొలమానంగా తీసుకుంటారు. ఈ వయోపరిధిలోని పిల్లలు బడిలో ప్రాథమిక లేదా హైస్కూల్ విద్యలో నమోదై ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు చదువులు మానేయడం అంతకంతకూ పెరుగుతున్నది. ఓవైపు నమోదు తగ్గిపోతున్నది. మరోవైపు మధ్యలో చదువు మానేసేవారి సంఖ్యా పెరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 2025లో ఇలాంటి పిల్లల సంఖ్య 27.2 కోట్లు దాటింది. యునెస్కో విశ్వ విద్యా పర్యవేక్షణ (జెమ్) బృందం తాజా నివేదిక ఈ వివరాలు వెల్లడించింది. బడికి వెళ్లలేని/వెళ్లని చిన్నారుల సంఖ్య గతేడాది అంచనాలతో పోలిస్తే స్వల్పంగా (3.1%) పెరగడం గమనార్హం. మొత్తంగా చూస్తే బడివయసు పిల్లల్లో చదువుకోనివారు ప్రాథమిక దశ పిల్లలు 11 శాతం (7.8 కోట్లు), దిగువ సెకండరీ దశ పిల్లలు 15 శాతం (6.4 కోట్లు), ఎగువ సెకండరీ దశ పిల్లలు 31 శాతం (13 కోట్లు) ఉన్నారు.

రాజకీయ అస్థిరతలు, పేదరికం, వసతుల లేమి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పక తప్పదు. ఘర్షణాత్మక ప్రాంతాల్లో బడికి వెళ్లలేని పిల్లల సంఖ్య రికార్డులకు ఎక్కిన దానికన్నా తక్కువే ఉంటుందని నివేదిక సూచించింది. ఉదాహరణకు గాజా వంటి నిత్య సంక్షుభిత ప్రాంతాల్లో లెక్కలు తీయడమూ అనేక ఇబ్బందులతో కూడుకుని ఉంటుందనేది తెలిసిందే. పిల్లలు చదువుకోలేకపోవడానికి లింగవివక్ష కూడా కారణమవుతున్నది. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్న తర్వాత బాలికలు బడికి వెళ్లవద్దని నిషేధం విధించడంతో ఎందరో చదువుకు దూరమయ్యారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 (ఎస్డీజీ-4) అనే చొరవను చేపట్టింది. ఇందులో ప్రభుత్వాలు తమతమ జాతీయ లక్ష్యాలు సాధిస్తే 2030 నాటికి చదువుకోలేని పిల్లల సంఖ్య 16.5 కోట్లకు తగ్గుతుందని అంచనా వేశారు. అయితే ఈ ఏడాది ఈ లక్ష్య సాధనలో 4 శాతం వెనుకబడిపోవడంతో 7.5 కోట్ల లోటు ఏర్పడటం ఆందోళన కలిగిస్తున్నది.ఎస్డీజీ-4లో ఇండియా మిశ్రమ ఫలితాలు సాధించడం గమనార్హం. భారత్ స్కోర్ కొంత మెరుగుపడినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా వెనుకబడి ఉన్నది. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో, ప్రీ-ప్రైమరీ టీచర్ల అర్హతల్లో ముందంజ సాధించినప్పటికీ తొలినాళ్ల శిశువిద్యలో, చూచి చదవడం వంటి విషయాల్లో సమస్యలున్నాయి. లక్ష్యాల సాధనకు మరింత ఉధృతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెప్తున్నది. కంప్యూటర్ యుగం నుంచి కృత్రిమమేధలోకి ఎగబాకుతున్న ప్రపంచంలో ఇంకా చదువుకు దూరమైన చిన్నారులు ఉండటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అత్యాధునిక ఆయుధాలతో అతి సూక్ష్మ లక్ష్యాలను సైతం ఛేదించగలుగుతున్న నేటి రోజుల్లో చిన్నారుల భవితవ్యంపై ప్రభావం చూపే విద్యా లక్ష్యాలను చేరుకోకపోవడం క్షంతవ్యం కాదు. చిన్నారులందరికీ ఎలాంటి వివక్షలు లేకుండా చదువు అందుబాటులోకి తేవడం రేపటి భవితకు భరోసా అని చెప్పక తప్పదు.ప్రతి విద్యార్థి వెనుక ఓ కుటుంబ భవిష్యత్‌పిల్లలు చదువు మానేసిన ప్రతిసారీ, అది కేవలం ఒక్క విద్యార్థి పరిమితమైన విషాదం కాదు. అది ఒక కుటుంబం అంచనాల పతనం, సమాజపు అభివృద్ధి గమనాన్ని వెనక్కి లాకెళ్ళే పరిణామం. చదువుకు దూరమైన బాలురు తక్కువ వయసులో శ్రమలోకి నెట్టబడితే, వారి బాల్యమే కాకుండా, కుటుంబాల భవిష్యత్తుకూ తీవ్ర దెబ్బ తగులుతుంది. చదువే మార్గదర్శకంగా ఉండే కాలంలో, అది కోల్పోతే జీవితాంతం కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయి. కనుక, విద్యను బలంగా బలపరిచే విధానాలకే ప్రాధాన్యం ఇవ్వాలి.


ప్రభుత్వాల పాత్ర: హామీ నుంచి కార్యాచరణ దాకా

శిశువిద్య నుంచి ఉన్నత విద్య దాకా విద్యా ప్రాప్యత కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, వాటి అమలు స్థాయిలో లోటులు ఉన్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు శారీరకంగా ఉండి, ఉపాధ్యాయుల లేమి వల్ల పనిచేయడం లేదు. బాలికల చదువును ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే, లింగవివక్ష మరింత ముద్రపడే ప్రమాదం ఉంది. అందువల్ల, కేవలం విధాన ప్రకటనలకే కాదు - వాటి సమర్థవంతమైన అమలుకు పటిష్టమైన యంత్రాంగం అవసరం. జాతీయ విద్యా విధానాలపై సమీక్ష చేస్తూ, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎక్కువగా కనిపిస్తోంది.

జవాబుదారీ సమాజం మనం అయితే, చదువులవైపు చూపు మరలించాలి. అప్పుడే రేపు మనదవుతుంది.



## పడమర ముఖంగా ఉన్న ఇంటిని కొంటున్నారా.. ఈ పొరపాట్లు చేయకండి



పడమర ముఖంగా ఉండే ఇళ్ల గురించి వాస్తు శాస్త్రంలో అనేక అంశాలను గురించి వివరించారు. సాధారణంగా, తూర్పు ముఖంగా ఉండే ఇళ్లకు ఉన్నంత ప్రాధాన్యత పడమర ముఖంగా ఉండే ఇళ్లకు ఇవ్వరు, కానీ సరైన వాస్తు నియమాలు పాటిస్తే ఈ ఇళ్ళు కూడా శుభ ఫలితాలను ఇస్తాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. పడమర దిశను శని గ్రహం పాలిస్తుందని, ఇది కృషి, క్రమశిక్షణ, న్యాయానికి ప్రతీక అని వాస్తు నమ్మకం. ఈ దిశ పశ్చిమ దేవుడైన వరుణ దేవుడికి కూడా అంకితం చేయబడింది, ఆయన సంపద శ్రేయస్సును ప్రసాదిస్తారు. పడమర ముఖంగా ఉండే ఇళ్లకు సంబంధించి వాస్తు చెప్పే కొన్ని ముఖ్యమైన అంశాలు ఇక్కడ ఉన్నాయి:సానుకూలతలు: ధన లాభం, శ్రేయస్సు: పడమర ముఖంగా ఉండే ఇళు వ్యాపారులకు, రాజకీయ నాయకులకు, మరియు బోధకులకు అనుకూలంగా ఉంటాయని అంటారు. ఇది ధన లాభాలను, ఆర్థిక శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది.సామాజిక కీర్తి: ఈ దిశలో ఉన్న ఇళ్లలో నివసించే వారికి సామాజికంగా గుర్తింపు, కీర్తి లభిస్తాయని నమ్మకం. పిల్లలకు అనుకూలం: ఇంట్లోని పెద్ద కుమారుడికి (జ్యేష్ఠ పుత్రుడు) ఈ దిశ శుభప్రదమని కొందరు వాస్తు నిపుణులు భావిస్తారు.


సాయంకాలపు సూర్యరశ్మి: సాయంకాలం సూర్యరశ్మి ఇంట్లోకి ప్రవేశించి, ఇల్లు వెచ్చగా ఉండటానికి సహాయపడుతుంది, ముఖ్యంగా చల్లని ప్రాంతాలలో ఇది ప్రయోజనకరం.ప్రతికూలతలు, నివారణలు:

ఉష్ణం: పడమర దిశ సాయంత్రం వేడిని ఎక్కువగా స్వీకరిస్తుంది కాబట్టి, వేసవిలో ఇల్లు వేడిగా మారే అవకాశం ఉంది.పరిష్కారం: ఇంటి ముందు భాగంలో కిటికీలు తక్కువగా ఉంచడం, దట్టమైన చెట్లు నాటడం, లేదా డబుల్ గ్లేజ్డ్ విండోస్ ఏర్పాటు చేయడం మంచిది.ఆర్థిక సమస్యలు: వాస్తు నియమాలు సరిగ్గా పాటించకపోతే, ఆర్థిక నష్టాలు లేదా అప్పులు పెరిగే అవకాశం ఉందని కొన్ని నమ్మకాలు ఉన్నాయి.పరిష్కారం: ఇంట్లో ముఖ్యంగా వాయువ్య (నార్త్ వెస్ట్), నైరుతి (సౌత్ వెస్ట్) దిశలలో వాస్తు దోషాలు లేకుండా చూసుకోవడం ముఖ్యం. నైరుతి దిశలో భారీ వస్తువులు ఉంచడం శుభకరం.ప్రధాన ద్వారం: పడమర ముఖంగా ఉన్న ఇళ్లకు ప్రధాన ద్వారం ఎల్లప్పుడూ ఆగ్నేయ (సౌత్ ఈస్ట్) మూలకు దూరంగా ఉండాలి. ఉత్తర-పడమర (నార్త్ వెస్ట్) వైపున ద్వారం ఉండటం శ్రేయస్కరం.ఆరోగ్య సమస్యలు: కొన్నిసార్లు నివాసితులకు ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా కీళ్ల నొప్పులు లేదా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని భావిస్తారు.పరిష్కారం: ఇంటి మధ్య భాగం (బ్రహ్మస్థానం) శుభ్రంగా, ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. పడమర దిశలో భారీ ఫర్నిచర్ ఉంచడం, గోడ రంగులను తేలికపాటి, ప్రశాంతమైన రంగులలో ఎంచుకోవడం మంచిది.ప్రవేశ ద్వారం: పడమర దిశలో 9 వాస్తు పదాలు ఉంటాయి. వీటిలో 3, 4, 5, 6 పదాలు శుభకరమైనవి. ఈ పదాలలో ప్రధాన ద్వారం ఏర్పాటు చేసుకోవాలి. మొదటి మరియు రెండవ పదాలు అశుభకరమైనవిగా పరిగణిస్తారు.మొత్తంగా చెప్పాలంటే, పడమర ముఖంగా ఉండే ఇళ్లు వాస్తు ప్రకారం అశుభం అని చెప్పడం సరైనది కాదు. సరైన వాస్తు నియమాలు, ముఖ్యంగా ద్వారాల స్థానం, గదుల అమరిక, మరియు రంగుల ఎంపిక వంటివి పాటిస్తే, ఈ ఇళ్ళు కూడా నివాసితులకు మంచి ఫలితాలను, శ్రేయస్సును అందిస్తాయి. ఏదైనా ఇంటికి వాస్తు చూసేటప్పుడు కేవలం ముఖద్వారం ఒక్కటే కాకుండా, మొత్తం ఇంటి అమరికను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం.



## గ్యారెంటీల పేరుతో ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బెంగళూరు – నవభూమి:** రాష్ట్ర ప్రజల నుంచి అధిక పన్నులు వసూలు చేస్తూ, గ్యారంటీల పేరిట రాష్ట్రాన్ని నిలువు దోపిడీచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర యువఅధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆంజనేయశెట్టి కల్యాణమండపంలో నిర్వహించిన జెడీఎస్ పార్టీ మిస్డ్‌కాల్ అభియాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ తాలూకాలో నిధులను దుర్వినియోగం చేసి తెలంగాణలో నడిచిన ఎన్నికలకు ఆ నిధులను వాడుకున్న ప్రభుత్వ కాంగ్రెస్ అని అన్నారు.కుమారస్వామి అధికారంలోకి వస్తే పంచరత్న యోజన పథకాలను ఇస్తామన్న హామీలను విమర్శించే హక్కు ఏ పార్టీకి లేదని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి పేరిట మోసం చేస్తూ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడం సిద్దరామయ్యకు సిగ్గుచేటన్నారు. 2028లో ముచ్చటగా మూడోసారి కుమారస్వామిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు పెట్టుకున్నారని అందుకు మిస్డ్‌కాల్ చివరి నంబరు 2028అని రావడం కూడా అదృష్టమన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రష్మిక, పావగడ తాలూకా అధ్యక్షులు ఈరన్న, గోవిందబాబు, ఎస్‌కె రెడ్డి, అంజప్ప, జెడీఎస్ నాయకులు సురేంద్ర, చిన్న మల్లయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తహీరాబాను, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాస్క్ ధరించి పెట్రోల్ పంపు వర్కర్‌పై దాడి..



**న్యూఢిల్లీ–నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షెహర్‌లో మరో పెట్రోల్ పంపు దాడి ఘటన జరిగింది. ఓ సీఎన్‌జీ పంపులో.. అక్కడి వర్కర్‌పై కొందరు దాడి చేశారు. ఆ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలకు చిక్కాయి. బులంద్‌షెహర్‌లోని ఔరంగాబాద్ పట్టణంలో ఈ ఘటన జరిఇంది. పేమెంట్ విషయంలో గొడవ జరిగినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఉన్న వ్యక్తులు .. సీఎన్జీ ఫిల్ చేసిన తర్వాత పేమెంట్ అంశంలో ఘర్షణకు దిగారు. అయితే మాస్క్ ధరించిన వచ్చిన కొందరు తమ చేతుల్లో ఉన్న కర్రలతో వర్కర్‌పై అటాక్ చేశారు. విచక్షణరహితంగా పంప్ ఉద్యోగిపై దాడి చేసి కారులో పరారీ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది..

## మోదీతో మెలోనీ.. ట్రెండింగ్‌లో 'మెలోడీ' మూమెంట్



**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య స్నేహబంధం మరోసారి నెటిజన్లను ఆకర్షిస్తోంది. కెనడాలోని కాననాస్కిస్‌లో 51వ జీ7 శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సదస్సులో ప్రపంచ దేశాల నాయకులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ కూడా ఈ సదస్సుకు వెళ్లారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ కూడా వచ్చారు. ఈ సందర్భంగా మోదీ, మెలోనీ కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు.

ఇందుకు సంబంధించిన ఫొటోను ఇటలీ ప్రధాని ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు 'మెలోడీ'హ్యాష్‌ట్యాగ్‌తో ఈ ఫొటోను తెగ వైరల్ చేస్తున్నారు. కాగా, ఇప్పటికే పలుసార్లు వీరిద్దరి ఫొటోలూ వైరల్ అయిన విషయం తెలిసిందే. దుబాయ్‌లో కాప్28 సదస్సు జరిగిన సమయంలో కూడా వీరి సెల్ఫీ ఫొటో వైరల్ అయ్యింది. గతేడాది ఇటలీలో జరిగిన జీ7 సదస్సు సమయంలోనూ వీరి ఫొటో నెటిజన్లు ఆకర్షించింది. ఇప్పుడు మరోసారి 'మెలోడీ' మూమెంట్ వైరల్ అవుతోంది.

## కల్వర్ట్‌ను ఢీకొని కారులో మంటలు..

### ఒకే కుటుంబానికి చెందిన 5 గురు మృతి



**న్యూఢిల్లీ–నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు వ్యక్తులు మృతిచెందారు. బులంద్‌షెహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. బుదౌన్‌లో జరిగిన పెళ్లి వేడుకకు వెళ్లి.. తిరిగి వస్తున్న క్రమంలో దుర్ఘటన చోటుచేసుకున్నది. హైవేపై ఉన్న కల్వర్ట్‌ను కారు ఢీకొన్నదని, ఆ తర్వాత ఓవర్‌టర్న్ తీసుకుని, మంటలు అంటుకున్నట్లు పోలీసులు చెప్పారు. డ్రైవర్ నిద్రమత్తులోకి వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున 5.30 నిమిషాలకు జానిపుర్ గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగినట్లు అదనపు ఎస్పీ తేజ్‌వీర్ సింగ్ చెప్పారు.కల్వర్ట్‌ను ఢీకొని, కారుకు నిప్పు అంటుకున్న విషయాన్ని స్థానికులు పోలీసులకు చేరవేశారు. తక్షణమే స్థానిక పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు వెళ్లింది. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గుల్నాజ్ అనే 28 ఏళ్ల వ్యక్తి ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. బుదౌన్ జిల్లాలో జరిగిన వెడ్డింగ్‌కు వెళ్లి.. రిటర్న్ అవుతున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణ ద్వారా తెలిసినట్లు పోలీసులు చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపారు.

## ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రికులకు హెలికాప్టర్ సర్వీసులు ఉండవు



**న్యూఢిల్లీ–నవభూమి:**మరికొన్ని రోజుల్లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ఏటా వేలాది మంది యాత్రికులు తరలివస్తుంటారు. అయితే, ఇటీవలే పహల్గాం ఉగ్రదాడితో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.జమ్ము కశ్మీర్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది యాత్రికులకు హెలికాప్టర్ సర్వీసులుఉండవని స్పష్టం చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలను అనుసరించి.. యాత్రికులు దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం, ఉత్తర కశ్మీర్‌లోని బాల్తాల్ మార్గం నుంచి కాలినడకన, లేదా పోనీల సాయంతో మంచు లింగం వద్దకు చేరుకోవాలని తెలిపింది.కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన జరిగిన భద్రతా సమావేశంలో డైరెక్టర్ ఇంటెలిజెన్స్ బ్యూరో, జమ్ము కశ్మీర్ ముఖ్య కార్యదర్శి అటల్ డల్లూ, డీజీపీ నళిన్ ప్రభాత్, నిఘా అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం జులై 1 నుంచి ఆగస్టు 10 మధ్య అమర్‌నాథ్ యాత్ర మార్గాలను 'నో ఫ్లై జోన్‌లు'గా జమ్ము ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది.

## పిడుగుల వర్షం.. 12 మంది దుర్మరణం

**బీహార్ –నవభూమి:** బీహార్ రాష్ట్రంలో వర్ష బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు, వడగళ్ల వానలు రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలం చేశాయి. వర్షం కారణంగా అనేక చోట్ల పిడుగులు పడ్డాయి. ఈ పిడుగుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 మంది ప్రాణాలు కోల్పోయారు.బక్సర్‌లో నలుగురు, పశ్చిమ చంపారన్‌లో ముగ్గురు, కతిహార్‌లో ఇద్దరు, కైమూర్, లఖిసరై, సీతామర్హి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం నితీశ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

అంతేకాదు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు (ఒక్కో కుటుంబానికి) ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్న సమయంలో బహిరంగ ప్రదేశాలకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలని సూచించారు.

# హనీమూన్ హత్య కేసులో మరో కొత్త కోణం



**కాశ్మీర్‌లోని నవభూమి:**దేశవ్యాప్తంగా సంచలనం రేపిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ (29) పెళ్లైన రెండు వారాల్లోనే భార్య సోనమ్ కుట్రకు బలైపోయిన సంగతి తెలిసిందే. హనీమూన్‌లోనే తన ప్రియుడు రాజ్ కుశ్వాహా, మరో ముగ్గురు కిరాయి హంతకులతో కలిసి రాజాను హత్యచేయించింది.

పోలీసుల కథనం ప్రకారం.. హనీమూన్ కోసం మేఘాలయలోని సోహ్రా ప్రాంతానికి వెళ్లిన రాజా–సోనమ్ జంట మే 23న కనిపించకుండా పోయారు. ఆపై జూన్ 2న రాజా మృతదేహం ఒక లోయ వద్ద గుర్తించారు. మిస్సింగ్ వ్యవహారంగా మొదలై చివరకు రక్తపాతం, కుట్ర కేసుగా మారింది. ఇష్టంలేని పెళ్లి చేసుకున్న సోనమ్.. రాజాను అత్యంత కిరాతకంగా ప్రియుడి సాయంతో హత్య చేయించింది.రాజా రఘువంశీపై విశాల్ సింగ్ చౌహాన్ అనే కిరాయి హంతకుడు వేటకొడవలితో మొదటి వేటు వేశాడు. ఆ దెబ్బకు రాజా ఆర్తనాదాలు చేశాడు. ఒంటి నుంచి రక్తం ధారలా కారుతూ, బాధతో అరుస్తోన్న రాజాను చూసిన సోనమ్ అక్కడి నుంచి పారిపోయిందని పోలీసుల చెబుతున్నారు. రాజా చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాతే ఆమె మళ్లీ ఘటనాస్థలికి తిరిగొచ్చింది. అనంతరం మృతదేహాన్ని అక్కడ నుంచి పడేయడానికి హంతకులకు సహాయం చేసింది.సోనమ్ ప్రియుడిగా భావిస్తోన్న రాజ్ కుశ్వాహా ఆమె కుటుంబానికి చెందిన ఫర్నిచర్ షీట్ యూనిట్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరి మధ్య కొనసాగుతున్న సంబంధమే రాజా హత్యకు దారితీసిందని పోలీసులు తెలిపారు. రాజ్ కుశ్వాహా సహకారంతోనే హత్యకు కిరాయి హంతకులను నియమించారని విచారణలో తేలింది. హత్యకు పాల్పడిన విశాల్ చౌహాన్, ఆకాష్ రాజ్‌పుత్, ఆనంద్ కుర్మిలను ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, సోనమ్‌కు ఈ పెళ్లి ఇష్టం లేదని, ముందే తల్లిని కూడా హెచ్చరించిందని తెలిసింది.రాజా హత్య కేసు విచారణ ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం మేఘాలయలోని సోహ్రా ప్రాంతానికి నిందితులను తీసుకెళ్లి సంఘటన స్థలంలో సీన్ రిక్రియేట్ చేశారు. వేటకొడవలితోనే రాజాను హత్య చేసినట్టు భావించిన పోలీసులు, మరో మారణాయుధాన్ని కూడా లోయలోకి విసిరేసినట్టు గుర్తించారు. హత్య అనంతరం పరారీలో ఉన్న సోనమ్.. జూన్ 8న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్ జిల్లా నందగంజ్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయింది. తాను ఈ హత్య చేయించినట్టు ఆమె పోలీసుల ఎదుగ అంగీకరించింది.ఇక, సోనం సోదరుడు గోవింద్. సోదరితో తమ కుటుంబం పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు ప్రకటించాడు. అంతేకాదు, రాజా కుటుంబానికి మద్దతుగా నిలుస్తామని, న్యాయపోరాటంలో తోడుంటామని కూడా ప్రకటించాడు. ఇండోర్‌కు చెందిన ట్రావెల్ వ్యాపారి అయిన రాజా రఘువంశీకి.. మే 10న సోనమ్‌తో వివాహం జరిగింది. ఈ జంటన మే 20 హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లి.. మే 23 తర్వాత ఆచూకీలేకుండా పోయింది. పది రోజుల అనంతరం

## అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తులో కీలక విషయాలు



**అహ్మదాబాద్–నవభూమి:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. అయితే ఈ దర్యాప్తులో తాజాగా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. కూలిపోయిన ఎయిరిండియా విమానానికి.. 3 నెలల క్రితమే ఇంజిన్‌ను మార్చినట్లు తేలింది. ఈ నేపథ్యంలోనే అంత త్వరగా ఇంజిన్ పాడవడం ఏంటి అనేది ఇప్పుడు అంతుచిక్కడం లేదు. మరోవైపు.. ఈ విమాన ప్రమాదానికి కారణం రెండు ఇంజిన్లు ఒకేసారి పనిచేయకపోవడమేనని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.ఈనెల 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో విమానంలో పైలట్లు, సిబ్బంది ప్రయాణికులు కలిసి మొత్తంగా 242 మంది ఉండగా.. అందులో ఒకే ఒక్క వ్యక్తి మినహా అంతా చనిపోయారు. ఇక ఆ విమానం మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై పడటంతో అక్కడ మరో 30 మందికి పైగా ప్రాణాలు విడిచారు. అయితే విమానం కుడి ఇంజిన్‌లో సమస్య తలెత్తడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని దర్యాప్తు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే కేవలం 3 నెలల క్రితమే ఆ ఇంజిన్‌కు మరమ్మతులు చేసినట్లు తాజాగా నిర్వహించిన దర్యాప్తులోవెల్లడైంది.ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న అధికారులు ముఖ్యంగా కుడివైపు ఇంజిన్‌పై దృష్టి సారించారు. ఆ ఇంజిన్‌ను ఈ ఏడాది మార్చిలో ఓవర్‌హాల్ చేసి తిరిగి అమర్చినట్లు గుర్తించారు. అంటే మరమ్మతులు చేసిన కొద్ది నెలలకే ఇలా జరగడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. దాదాపు 12 ఏళ్ల నాటి బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానానికి చివరిసారిగా 2023 జూన్‌లో పూర్తిస్థాయిలో నిర్వహణ తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఈ ఏడాది డిసెంబర్‌లో తనిఖీలు చేయాల్సిఉంది. ఇంజిన్ ఓవర్‌హాల్ చేసిన తర్వాత ఇంత తక్కువ సమయంలోనే ప్రమాదం జరగడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి సంబంధించి మరింత లోతైన విచారణ జరుగుతోంది.


ఈ ప్రమాదం తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానాలన్నింటికీ భద్రతా తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఎయిరిండియాకు చెందిన 33 బోయింగ్ 787 విమానాల్లో తొమ్మిదింటికి తనిఖీలు పూర్తి చేశారు. మిగిలిన విమానాలను అధికారులు ఇంకాడీజీసీఏ ఆదేశాల ప్రకారం వన్ టైమ్ భద్రతా తనిఖీలను పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని ఎయిరిండియా ప్రకటించింది. బోయింగ్ 787 విమానాలు తిరిగి భారత్‌కు వచ్చిన తర్వాత వాటిని మళ్లీ నడపడానికి అనుమతి ఇవ్వడానికి ముందు ఈ తనిఖీలు జరుగుతున్నాయని తెలిపింది. డీజీసీఏ ఇచ్చిన గడువులోగా మిగిలిన 24 విమానాలకు కూడా తనిఖీలను పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎయిరిండియా తెలిపింది. ఈ తనిఖీల వల్ల విమానాల రాకపోకల్లో ఆలస్యం జరిగే అవకాశాలు ఉంటాయని పేర్కొంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లే విమానాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని వెల్లడించింది.

## ఫ్లైవోవర్ పైనుంచి పడిన మామిడి కాయల వ్యాన్.. నలుగురు దుర్మరణం



**న్యూఢిల్లీ–నవభూమి:**మార్నింగ్ వాక్ కోసం వచ్చినవాళ్లు ఫ్లైవోవర్ కింద నడుస్తున్నారు. తెల్లవారడంతో ఫ్లైవోవర్‌పైన అప్పుడప్పుడే వాహనాల రద్దీ పెరుగుతోంది. ఈ క్రమంలో మామిడి కాయల లోడుతో వచ్చిన ఓ వ్యాన్ అదుపుతప్పి ఫ్లైవోవర్ పైనుంచి దూసుకెళ్లి కింద మార్నింగ్ వాక్ చేస్తున్న వాళ్లపై పడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా పోలీస్‌స్టేషన్ ఏరియాలోని షాద్రా ఫ్లైవోవర్ దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఆగ్రా పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద మృతుల్లో ముగ్గురు మార్నింగ్ వాకర్స్ కాగా, ఒకరు వ్యాన్ డ్రైవర్ అని పోలీసులు తెలిపారు. వ్యాన్‌లో ఉన్న హెల్పర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడని చెప్పారు.

## డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోదీ



**ఆల్‌బెర్టా–నవభూమి:**డీప్ ఫేక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రధాని మోదీ( ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ జనరేట్ కాంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా క్లియర్ డిక్లరేషన్ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. కెనడాలోని ఆల్‌బెర్టాలో జరుగుతున్న జీ7 దేశాల సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన డీప్ ఫేక్ కాంటెంట్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ ఆధారిత సమస్యలను తగ్గించాలని ఆయన సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ విషయంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్లోబల్ గవర్నెన్స్ అవసరమని ప్రధాని మోదీ వెల్లడించారు. ప్రస్తుతం ఏఐ యుగం నడుస్తోందని, టెక్నాలజీతో అవసరమైన వ్యవస్థను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.ఏఐ అనేది ఎనర్జీ ఇంటెన్సివ్ టెక్నాలజీ వ్యవస్థగా మారిందని, టెక్నాలజీ ఆధారిత సమాజాన్ని నిర్మించాలంటే, రెన్యువబుల్ ఎనర్జీ అవసరమన్నారు. సరసమైన, నమ్మదగిన, స్థిరమైన వ్యవస్థలను తీర్చిదిద్దడమే భారతదేశ ప్రాముఖ్యత అని మోదీ పేర్కొన్నారు. టెక్నాలజీ వల్ల ప్రజలకు లబ్ధి జరిగితేనే, అప్పుడు దాన్ని విలువైనదని భావిస్తామని, ఇలాంటి అంశాల్లో ఏ దేశాన్ని కూడా వెనక్కి నెట్టాల్సిన అవసరం లేదన్నారు. భారత్ తన టెక్నాలజీని ప్రజాస్వామ్య పరం చేసిందని, దాంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా సాధారణ ప్రజల్ని బలోపేతం చేసినట్లు చెప్పారు. సమగ్రమైన, సామర్థ్యవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ అవసరమని పేర్కొన్నారు.

## ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించిన మోదీ



**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ–7 సదస్సు కోసం కెనడా వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇదే సదస్సు కోసం అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు కూడా అక్కడకు వచ్చారు. ఈసందర్భంగానే ట్రంప్, మోదీల మధ్య ద్వైపాక్షిక భేటీ ఉండగా.. కొన్ని అనివార్య కారణాల వల్ల వెంటనే ట్రంప్ వెంటనే తమ దేశానికి తిరిగి వెళ్లిపోయారు. దీంతో మోదీ, ట్రంప్ ల సమావేశం రద్దు అయింది. కానీ ఆ తర్వాత ఈ ఇద్దరు నేతలు ఫోన్ లో మాట్లాడుకున్నారు. ఈక్రమంలోనే ట్రంప్.. మోదీని తమ దేశానికి ఆహ్వానించారు. కెనడా పర్యటన పూర్తై భారత్ వెళ్లిన తర్వాత తమ దేశానికి రావాలంటూ కోరారు. కానీ మోదీ మాత్రం.. ట్రంప్ ముఖం మీదే అమెరికాకు రాలేనని చెప్పినట్లు, ఆయన ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ కూడా తాజాగా వెల్లడించింది.ప్రధాని నరేంద్ర మోదీ జీ–7 సదస్సు కోసం కెనడాకి వెళ్లిన విషయం అందరికీ తెలిసింది. అయితే మోదీ కెనడా పర్యటన ముగించుకొని భారత దేశానికి తిరిగి వచ్చిన వెంటనే.. వాషింగ్టన్ రావాలంటూ ట్రంప్ ప్రధాని మోదీని ఆహ్వానించారు. ట్రంప్ తన అధ్యక్ష పదవి కాలంలో ప్రధాని మోదీతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఇద్దరు నాయకులు అనేక సందర్భాలలో బహిరంగంగా ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు. అయితే ప్రస్తుతం మోదీ ప్రధానిగా తన మూడో విడత పదవిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా, అంతర్జాతీయంగా ఆయనకు అనేక ముందస్తు కార్యక్రమాలు, షెడ్యూల్‌లో ఉన్నాయి. ఈ కారణంగానే ఆయన తన మిత్రుడైన ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించారు.ఇదే విషయమైన విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ముందస్తు షెడ్యూళ్లు ఇప్పటికే నిండిపోయాయని..రాబోయే రోజుల్లో పలు ముఖ్యమైన సమావేశాలు, కార్యక్రమాల్లో ఆయన పాల్గొనాల్సి ఉందని తెలిపాయి. ప్రస్తుతం భారత దేశం అనేక అంతర్జాతీయ భాగస్వామ్యాలు, దేశీయ అభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి సారించిందని గుర్తు చేశాయి. ఇలాంటి సమయంలో ఇతర పర్యటనలకు సమయం కేటాయించడం కష్టమని చెప్పాయి. ట్రంప్ చేసిన అమెరికా పర్యటన ఆహ్వానాన్ని ప్రధాని మోదీ మర్యాద పూర్వకంగానే తిరస్కరించినట్లు వెల్లడించాయి. అలాగే భవిష్యత్తులో అనుకూలమైన సమయంలో అమెరికాను సందర్శించే అవకాశం ఉందని కూడా వర్గాలు సూచించాయి.

# మానస సరోవర్ యాత్రకు వెళ్లొచ్చారా.. అయితే ఈ చిన్న పని చేసి లక్ష రూపాయలు పొందండి!



**న్యూఢిల్లీ–నవభూమి:**పవిత్ర కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లే వారికి సర్కారు శుభవార్త తెలిపింది. ముఖ్యంగా అక్కడకు వెళ్లొచ్చే ప్రతీ ఒక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. అయితే ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా ఓ చిన్న దరఖాస్తు. యాత్రకు వెళ్లి తిరిగొచ్చిన వెంటనే ఇందుకోసం దరఖాస్తు చేసుకుంటే.. నేరుగా మీ ఖాతాలోనే లక్ష రూపాయలు పడిపోతాయి. ఒకవేళ యాత్రలోనే ప్రాణాలు కోల్పోయినా.. వారి కుటుంబ సభ్యులు కూడా ఈ దరఖాస్తు చేసుకోవచ్చు. మరి ఇందుకు ఎవరెవరు అర్హులు, ఎలా, ఎక్కడ దరధఖాస్తు చేసుకోవాలో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.కైలాస మానస సరోవర్ యాత్రను చేపట్టాలనుకునే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రవాసులకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను ప్రకటించింది. ఈ ఆధ్యాత్మిక ప్రయాణానికి వెళ్లే యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలియజేసింది. ఇది రాష్ట్రంలోని వేలాది మంది భక్తులకు గొప్ప ప్రోత్సాహంగా, ఒక గొప్ప వరంలా మారనుంది.పవిత్ర కైలాస మానస సరోవర్ యాత్ర హిందూ మతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పుణ్య క్షేత్రాలలో ఒకటి. ఈ యాత్రను చేపట్టడం ఒక జీవిత కాల కలగా చాలా మంది భావిస్తారు. అయితే ఈ యాత్రకు అయ్యే ఖర్చు చాలా అధికంగా ఉండటంతో.. ఆర్థికంగా వెనుకబడిన భక్తులు తమ కలను నెరవేర్చుకోలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన యూపీ ప్రభుత్వం యాత్రికులకు ఆర్థిక భారాన్ని తగ్గించి, మరింత మంది ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని చేపట్టేలా ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందడానికి కొన్ని నిబంధనలు, అర్హతలు నిర్దేశించారు. యాత్రకు వెళ్లే సమయంలో దరఖాస్తుదారులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శాశ్వత నివాసితులై ఉండాలి. అలాగే కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమం ద్వారా వెళ్లినా, ప్రైవేటు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా వెళ్లినా లేదా సొంత ఏర్పాట్లతో వెళ్లినా ఈ పథకానికి అర్హులే. యాత్ర పూర్తయిన 90 రోజులలోపు దరఖాస్తుదారులు సంబంధిత శాఖ వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తు పత్రాలను సమర్పించాలి. అవసరమైన పత్రాల స్కాన్ చేసిన కాపీలను కూడా దరఖాస్తుతో పాటు జతచేయాలి.అయితే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. అర్హులైన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బులను బదిలీ చేస్తారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఒక వ్యక్తి జీవిత కాలంలో ఒక్కసారి మాత్రమే పొందగలరు. ఒకవేళ యాత్రకు వెళ్ళిన యాత్రికుడు మరణిస్తే.. వారి జీవిత భాగస్వామి లేదా ఆధారపడిన కుటుంబ సభ్యులు కూడా ఈ సాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అయితే దీనిపై సమీక్ష జరిపి.. ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటారు.

విమాన ప్రమాదంలో రాజు పటేల్ మానవత్వం.. అధికారులకు 70 తులాల బంగారం, రూ.80 వేలు అప్పగింతఈ పథకాన్ని దుర్వినియోగం చేసినా లేదా వాస్తవాలను దాచిపెట్టి లబ్ధి పొందడానికి ప్రయత్నించినా, నిధులను తిరిగి రాబట్టుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం హెచ్చరించింది. ఈ పథకం ద్వారా కైలాస మానస సరోవర్ యాత్ర మరింత మంది భక్తులకు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.



## ఆ ముక్క ట్రంప్ చెప్పాలె.. ప్రధానిని నమ్మేదెవరు..? : సంజయ్ రౌత్



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాని నరేంద్రమోదీ పై ఉద్ధవ్ థాకరే ర్గం శివసేన పార్టీ నాయకుడు సంజయ్ రౌత్ మరోసారి విమర్శలు గుప్పించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో థర్డ్‌పార్టీ జోక్యాన్ని అంగీకరించబోమని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పినట్లు తాజాగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.దీనిపై సంజయ్ రౌత్ స్పందించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తన జోక్యంతోనే సద్దుమణిగాయని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే 17 సార్లు చెప్పారని, ఈ క్రమంలో థర్డ్ పార్టీ జోక్యాన్ని అవసరం లేదని ట్రంప్‌తో ప్రధాని ఫోన్‌లో చెప్పారంటే ఎవరు నమ్ముతారని రౌత్ అనుమానం వ్యక్తంచేశారు. మోదీ తనతో మాట్లాడారు, భారత్-పాక్ వివాదంలో థర్డ్ పార్టీ జోక్యం వద్దన్నారు, ఈ అంశంపై ఇప్పటివరకు తాను చేసిన వ్యాఖ్యలను వాపస్ తీసుకుంటున్నాను అని ట్రంప్ చెప్పాలన్నారు.ప్రధాన మోదీ మాటలను ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో థర్డ్ పార్టీ జోక్యాన్ని భారత్ ఎన్నడూ అంగీకరించలేదని, ఇక ముందు కూడా అంగీకరించబోదని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పారని, వారి మధ్య అరగంటపాటు ఫోన్ సంభాషణ జరిగిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ క్రమంలో ఆ విషయం ట్రంప్ చెప్పాలంటూ రౌత్ స్పందించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



# భారత తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక అప్‌డేట్

## రూ.4,100 కోట్లతో సిగ్నలింగ్ వ్యవస్థ



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశ మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు పడింది. సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ సిస్టమ్స్ కోసం నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీమెన్స్ కన్సార్టియానికి రూ.4,100 కోట్ల కాంట్రాక్ట్‌ను అప్పగించింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా గంటకు 350 కిలోమీటర్ల వేగంతో రైలు పరుగులు పెట్టేందుకు ఈటీసీఎస్ లెవెల్ 2 సిగ్నలింగ్ వ్యవస్థను సీమెన్స్ అమలు చేస్తుంది. ఈ నిర్ణయం మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మద్ధతును తెలియజేస్తుందని సీమెన్స్ సంస్థ తెలిపింది.

తొలి బుల్లెట్ రైలు ఎప్పుడెప్పుడు పరుగులు పెడుతుందా అని దేశం మొత్తం ఎదురుచూస్తోంది. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ అయిన అహ్మదాబాద్ ముంబై మధ్య నిర్మిస్తున్న హై స్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణంలో కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు అవసరమైన అత్యాధునిక సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ సిస్టమ్స్ కాంట్రాక్ట్‌ను.. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీమెన్స్ కన్సార్టియానికి ఇచ్చింది. దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్, సీమెన్స్ లిమిటెడ్, సీమెన్స్ మొబిలిటీ జీఎంబీహెచ్‌తో కూడిన ఈ కన్సార్టియం.. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం అధునాతన సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థలను అమలు చేసే కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది.ఈ కాంట్రాక్ట్ విలువ సుమారు రూ.4,100 కోట్లు అని సీమెన్స్ లిమిటెడ్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇందులో సీమెన్స్ లిమిటెడ్ వాటా రూ.1,230 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో అధునాతన సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ టెక్నాలజీల డిజైన్, ఇన్‌స్టాలేషన్ సహా 15 ఏళ్ల పాటు దీర్ఘకాలిక మెయింటెనెన్స్ కూడా ఇందులో ఉంటుంది. సీమెన్స్ సంస్థ యూరోపియన్ ట్రైన్ కంట్రోల్ సిస్టమ్ లెవెల్ 2 (ఈటీసీఎస్) ఆధారిత సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ సిస్టమ్స్‌ను ఈ ప్రాజెక్ట్‌లో అమలు చేయనుంది. ఈ సిస్టమ్ రైలు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడానికి సహాయపడతాయి, రియల్‌టైమ్ మానిటరింగ్‌ను కూడా అందిస్తాయి. నాన్ స్టాప్ వైర్‌లెస్ కనెక్టివిటీని అందిస్తాయి. కేంద్రీకృత ట్రాఫిక్ కంట్రోల్ కెపాసిటీని కలిగి ఉంటాయి. ఈటీసీఎస్ లెవెల్ 2 సిగ్నలింగ్ స్టాండర్డ్ ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో విజయవంతంగా అమలు చేస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ 54 నెలల్లో అమలు చేయబడుతుందని.. సీమెన్స్ 15 సంవత్సరాల నిర్వహణ సేవలను అందిస్తుందని.. దీనివల్ల సిస్టమ్ దీర్ఘకాలిక విశ్వసనీయతను నిర్ధారిస్తుందని ఈ ప్రకటనలో సంస్థ పేర్కొంది. ఒక కన్సార్టియంగా, ప్రతిష్టాత్మకమైన ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కావడం గర్వకారణమని సీమెన్స్ సంస్థ వెల్లడించింది. మేక్ ఇన్ ఇండియాకు తాము కట్టుబడి ఉన్నామని.. ఈ ప్రాజెక్టు చెబుతోందని సీమెన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ మాథుర్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో హై స్పీడ్ రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు ఒక కీలక అడుగుగా నిలుస్తుందని వెల్లడించారు.

## ఫోర్డో అణు కేంద్రంపై అందరి దృష్టి.. బంకర్ బస్టర్ బాంబే శరణ్యమా !



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్ అణ్వాయు ధాలు తయారీ చేస్తున్నదని, శరవేగంగా ఆ దిశగా అడుగులు వేస్తున్నదని, ఆ దేశాన్ని కంట్రోల్ చేయాలన్న ఉద్దేశంతోనే ఇజ్రాయిల్ దాడులకు దిగిన విషయం తెలిసిందే. అయితే దీనిలో భాగంగానే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై అటాక్ కూడా చేసింది. నటాంజ్ భూగర్భ అణు కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. కానీ కొండల్లో ఉన్న ఫోర్డో అణు కేంద్రాన్ని(.. ఇజ్రాయిల్ దాడులు ఏమీ చేయలేకపోయినట్లు తెలుస్తోంది. భూగర్భంలో సుమారు 295 అడుగుల లోతులో యురేనియం శుద్దీకరణ జరుగుతున్నట్లు కొన్ని ఏజెన్సీల ద్వారా సమాచారం అందుతోంది.అయితే ఇలాంటి అణు బంకర్‌ను.. ఏరియల్ దాడితో ధ్వంసం చేయడం కష్టమే అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బంకర్‌ను పేల్చే బాంబులు ఇజ్రాయిల్ వద్ద లేవని ఓ వాదన వినిపిస్తున్నది. అమెరికా వద్ద ఆ బాంబులు ఉన్నట్లు కొన్ని కోణాల్లో వార్తలు వ్యాపిస్తున్నాయి. అమెరికా వద్ద ఉన్న జీబీయూ-57 ఏ-బీ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబును వాడాలని ఇజ్రాయిల్ భావిస్తున్నది. దీని కోసమే అమెరికా మద్దతును ఇజ్రాయిల్ ఆశిస్తున్నట్లు కొన్ని మీడియా కథనాలు వెలుబడుతున్నాయి. జీబీయూ 57 బాంబు సుమారు 14 వేల కిలోల బరువు ఉంటుంది. కేవలం బీ2 స్టీల్త్ బాంబర్లు మాత్రమే దీన్ని పేల్చే అవకాశాలు ఉన్నాయి.

అమెరికాకు చెందిన జీబీయూ 57 బంకర్ బస్టర్ బాంబు.. సుమారు 60 మీటర్ల లోతులోకి వెళ్లిన తర్వాత పేలుతుంది. బాంబులను పేల్చుతూ డ్రిల్లింగ్ చేస్తే మరింత లోతుల్లోకి వెళ్లే బంకర్‌ను పేల్చే అవకాశాలు ఉన్నాయి. ఫోర్డో అణు కేంద్రంలో అత్యంత శుద్ధి చెందిన యురేనియంను వాడుతున్నారని, ఒకవేళ అక్కడ బంకర్లను పేల్చితే దాని వల్ల తీవ్ర స్థాయి రేడియేషన్ వెలుబడే అవకాశాలు ఉన్నట్లు అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ అభిప్రాయపడింది.కేవలం మిస్సైళ్లతో ఫోర్డో అణు కేంద్రాన్ని కూల్చడం సాధ్యం అయిన విషయం కాదు అని, ఇరాన్ చేపడుతున్న మిస్సైల్, న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను నిర్వీర్యం చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ పేర్కొన్న విషయం తెలిసిందే. ఇరాన్‌పై తాము చేపట్టిన ఆపరేషన్ .. ఫోర్డో అణు కేంద్రం కూల్చివేతతో పూర్తి అవుతుందని ఇజ్రాయిలీ అంబాసిడర్ యెచిల్ లీటర్ ఇటీవల పేర్కొన్నారు.

## నూడుల్స్ తిని, ఏసీ చల్లదనాన్ని ఆస్వాదించి.. దర్జాగా చోరీ



**లక్నో-నవభూమి:** తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలుపడ్డారు. ఎంచక్కా నూడుల్స్ వండుకుని తిన్నారు. ఏసీ వేసుకుని చల్లదనాన్ని ఆస్వాదించి విశ్రాంతి తీసుకున్నారు. తాపీగా అన్ని బీరువాలు, అల్మారాలు వెతికి చోరీకి పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. రిటైర్డ్ బ్యాంక్ అధికారి చికిత్స కోసం అతడి కుటుంబ సభ్యులంతా ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో లాక్ వేసి ఉన్న ఆ ఇంట్లో దొంగలు చొరబడ్డారు. కిచెన్‌లోని స్టవ్‌పై నూడుల్స్ వండుకున్నారు. బెడ్ రూమ్‌లో ఏసీ వేసుకుని అక్కడ నూడుల్స్ తిన్నారు. విశ్రాంతి తర్వాత అన్ని గదుల్లోని బీరువాలు, అల్మారాలను వెతికి చోరీకి పాల్పడి పారిపోయారు.కాగా, ఆ ఇంటి డోర్ లాక్ తీసి ఉండటాన్ని పొరుగింటివారు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఇంట్లోని బీరువాలు, అల్మారాలు తెరిచి ఉండటాన్ని గమనించారు. బట్టలన్నీ చిందరవందరగా పడేసి ఉండటాన్ని చూశారు. అలాగే కిచెల్‌లోని స్టవ్‌పై నూడుల్స్ వండిన ఆనవాళ్లు, బెడ్‌పై నూడుల్స్ తిన్న ప్లేట్లు, ఏసీ ఆన్ చేసి ఉండటాన్ని పరిశీలించారు. దొంగలు చాలా తాపీగా చోరీకి పాల్పడినట్లు గ్రహించారు.మరోవైపు ఢిల్లీలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పోలీసులు సంప్రదించారు. వారి ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని చెప్పారు. అయితే విలువైన బంగారు నగలను తమ వెంట తెచ్చినట్లు ఆ ఇంటి వారు తెలిపారు. దీంతో ఆ కుటుంబం తిరిగి వచ్చిన తర్వాత ఏం చోరీ జరిగిందో అన్నది తెలుసుకుని దర్యాప్తు చేస్తామని పోలీస్ అధికారి చెప్పారు. దొంగలను గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

## తమిళనాడు ఏడీజీపీ సస్పెన్షన్.. సుప్రీంకోర్టు సీరియస్ కామెంట్స్

**చెన్నై- నవభూమి:** తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా కళం బాక్కంకు సంబంధించిన ఓ ప్రేమ వ్యవహారంలో యువకుడి కిడ్నాప్ తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు ఏడీజీపీ జయరామ్ ను అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేసింది.దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ సీనియర్ పోలీసు అధికారి విచారణలో పాల్గొన్నందుకు ఆయనను ఎలా సస్పెండ్ చేస్తారంటూ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.. కళంబాక్కంకు చెందిన ఓ యువకుడు ఇటీవల తేనికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.కొన్ని రోజుల తర్వాత ఆ యువకుడి 16 ఏళ్ల సోదరుడు కిడ్నాప్ అయ్యాడు. ఈ కిడ్నాప్ వ్యవహారంలో ఏడీజీపీ జయరామ్‌కు సంబంధం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇటీవల విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు ఏడీజీపీని అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దాంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ఈ క్రమంలో ఏడీజీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టైన వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఏడీజీపీ హోదాలో ఉన్న తనను అరెస్టు చేశారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ కౌన్సిల్ వాదనలు వినిపించారు.ఏడీజీపీని కస్టడీలోకి తీసుకుని విచారణ అనంతరం మంగళవారం సాయంత్రమే విడుదల చేశామని ఆయన సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే తనను పోలీసులు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిందని ఏడీజీపీ వాదించారు. దాంతో సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఆయనొక సీనియర్ పోలీసు అధికారి అని, ఆయయను సస్పెన్షన్‌లో పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది.ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఆశ్చర్యం కలిగించాయని వ్యాఖ్యానించింది. ఆ ఉత్తర్వులు నిరుత్సాహపరిచేలా ఉన్నాయని కోర్టు ఆగ్రహించింది. గురువారం నాటికి ఏడీజీపీపై సస్పెన్షన్‌ను రద్దు చేసి.. ఆ సమాచారాన్ని న్యాయస్థానానికి తెలియజేయాలని ఆదేశించింది.

## స్కూళ్లలో హిందీ బోధనపై వెనక్కి తగ్గిన సర్కార్



**ముంబై- నవభూమి:** మహారాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 3వ భాషగా హిందీ బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు హిందీని తప్పనిసరి చేస్తూ గతంలో దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై వ్యతిరేకత రావడంతో బీజేపీ-షిండే శివసేన-అజిత్ పవార్ ఎన్సీపీల మహాయుతి కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో తప్పనిసరి అనే పదాన్ని తొలగించింది. ఈ మేరకు మహారాష్ట్ర పాఠశాల విద్యాశాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. హిందీని పాఠశాలల్లో తప్పనిసరి చేయడాన్ని మహారాష్ట్రలోని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలోనే మహా సర్కార్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.ఆ ప్రకటనలో హిందీ భాషను తప్పనిసరి చేయాలనే నిబంధనను తొలగించినట్లు మహారాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులకు హిందీకి బదులుగా మరో భాషను ఎంచుకునే అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు. అయితే ఆ భాష చదువుకోవాలనే వారు తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు ఉండాలని పేర్కొన్నారు. అప్పుడే ఆ సబ్జెక్టును ఆ పాఠశాలలో బోధిస్తారని స్పష్టం చేశారు. ఒకవేళ ఆ సబ్జెక్టుకు టీచర్ లేకపోతే ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహిస్తామని తెలిపింది.జాతీయ విద్యా విధానంలో భాగంగా త్రిభాషా సూత్రం ఉంది. దీని ప్రకారం దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్, ఒక స్థానిక భాషను నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ త్రిభాషా విధానాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. కావాలనే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకువస్తోందని పేర్కొంటున్నాయి. ఇక ఈ త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని ఎంకే స్టాలిన్ సర్కార్ తెలిపింది. హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేసింది.హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం హిందీని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తీవ్రంగా వ్యతిరేకించారు. శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకతను వ్యక్తం చేశారు. దీనిపై పోరాడేందుకు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ కూడా మహారాష్ట్ర రాజకీయాల్లో జోరుగా జరిగింది. ఈ నేపథ్యంలోనే సర్వత్రా విమర్శలు, వ్యతిరేకతలు వ్యక్తం కావడంతో మహారాష్ట్రలోని దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లుతెలుస్తోంది. తప్పనిసరి అనే పదాన్ని తొలగించామని విద్యాశాఖ తెలిపింది.

## శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్రకు మళ్లీ బ్రేకులు



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సంతతికి చెందిన వ్యోమగామి శుభాంషు శుక్లా అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా పడింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడి ప్రయాణం ఆలస్యం కాగా.. తాజాగా మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. స్పేస్ ఎక్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యాక్సియమ్ మిషన్ 4 (యాక్స్-4) అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ ప్రయోగం.. తాజాగా జూన్ 22వ తేదీకి రీషెడ్యూల్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ జాప్యానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%×ూూ%)లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పర్యవేక్షించడం కోసం నాసాకు అదనపు సమయం అవసరం కావడమే ప్రధాన కారణమని తెలుస్తోంది.1984లో సోవియట్ రష్యాకు చెందిన సోయజ్ వ్యోమ నౌకలో అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేష్ శర్మ చరిత్ర సృష్టించగా.. ఆ తర్వాత 41 ఏళ్ల అనంతరం నింగిలోకి వెళ్లనున్న రెండో భారతీయుడిగా శుభాన్షు శుక్లా నిలవనున్నారు. ముఖ్యంగా ఈ మిషన్ లో శుభాన్షు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు పోలాండ్, హంగేరి దేశాలకు చెందినవారు కూడా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. ఈక్రమంలోనే భారతీయులు అందరూ ఈ ప్రయోగం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ వివిధ సాంకేతిక కారణాలు, వాతావరణ పరిస్థితులు మరియు అంతరిక్ష కేంద్రంలోని పరిస్థితుల కారణంగా ఇది పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది.వాస్తవానికి యాక్సియమ్ మిషన్ 4 ప్రయోగాన్ని జూన్ 10వ తేదీన నిర్వహించాలని ముందుగా నిర్ణయించారు. కానీ ప్రతికూల పరిస్థితులు కాకరణంగా ఆ తర్వాతి రోజు అంటే జూన్ 11వ తేదీకి వాయిదా వేశారు. కానీ ఆ తర్వాత ఫాల్కన్ 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు గుర్తించి.. మళ్లీ ప్రయోగాన్ని వాయిదా వేశారు. ముఖ్యంగా 19వ తేదీన చేపడతామని చెప్పారు. కానీ ఇప్పుడు ఈ తేదీని కూడా 22వ తేదీకి మార్చుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్ తో సుదీర్ఘ చర్చలు జరిపిందని నేరుగా ఇస్రోనే వెల్లడించింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్ ఎక్స్ తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన మరమ్మతులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకుని జూన్ 22వ తేదీన ప్రయోగాన్ని చేపట్టాలని యాక్సియమ్ స్పేస్ వెల్లడించింట్లు ఇస్రో చెప్పింది.ప్రయోగానికి ముందు భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించడం అవశ్యకం. వ్యోమగాముల భద్రత, మిషన్ విజయం అత్యంత ప్రాధాన్యత కలిగినవి కాబట్టి ఎంత ఆలస్యం జరిగినా ఫర్వాలేదని అధికారులు చూస్తున్నారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ప్రయోగాన్ని చేపట్టాలని నిర్ణయించారు. జూన్ 22న యాక్సియమ్ మిషన్ 4 విజయవంతంగా ప్రయోగించబడి.. శుభాంషు శుక్లా అంతరిక్ష కేంద్రానికి చేరుకోవాలని యావత్ ప్రపంచం ఆకాంక్షిస్తోంది. ఈ మిషన్ అంతరిక్ష పరిశోధనలలో సరికొత్త అవకాశాలను తెరిచే అవకాశం ఉంది.

### ఎయిరిండియా విమానాన్ని

## వెనక్కి పంపిన అగ్నిపర్వతం..



**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాద ఘటన అనంతరం ఆ సంస్థకు సంబంధించిన ఏ విషయం అయినా నెట్టింట హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అగ్నిపర్వతం బద్దలవ్వడంతో వెనక్కి మళ్లిన ఎయిరిండియా విమానం విషయం తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా ఆ విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అవును... తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం బద్దలయ్యింది. సరిగ్గా ఆ అగ్నిపర్వతానికి సమీపంలో బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగువయనమైన ఎయిరిండియా విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. . రూ.5 లక్షలు ఇచ్చిన సీఎం దీంతో భారత్ సహా సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో... అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని.. తూర్పు ఇండోనేషియాలోని నుసా టెంగారా ప్రావిన్స్ లోని ఎయిర్ పోర్ట్ ను మూసివేసినట్లు వెల్లడించారు. కాగా... ఇండోనేషియాలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతాలలో ఒకటైన తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్ లో ఉన్న మౌంట్ లెవోటోబి లకిలకి మంగళవారం సాయంత్రం బద్దలైంది. దీని ఫలితంగా భారీ బూడిద 32,800 (10,000 మీటర్లు) అడుగులు ఆకాశంలోకి ఎగిసిపడిందని వార్తా సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఇదే సమయంలో... సుమారు 150 కి.మీ దూరం నుండి బూడిద మేఘం కనిపించిందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే... బాలిలోని న్గురా రాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అనేక విమానయాన సంస్థలు కార్యకలాపాలను నిలిపివేసాయి. ఎయిర్ న్యూజిలాండ్, వర్జిన్ ఆస్ట్రేలియా, సింగపూర్ కు చెందిన టైగర్ ఎయిర్ తో పాటు ఎయిరిండియా విమానాలను రద్దు చేశాయని లేదా దారి మళ్లించాయని తెలిపారు.

## అహ్మదాబాద్ టు లండన్.. ఎయిర్ ఇండియా విమానం మూడు గంటలు ఆలస్యం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సమస్యల వలయంలో చిక్కుకొన్నది. మొన్న జరిగిన విమాన ప్రమాదం ఘటన మరవకముందే ఈ సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం చర్చనీయాంశంగా మారింది. గడిచిన 48 గంటల్లోనే 8 ఎయిర్ ఇండియా విమానాల్లో సాంకేతిక లోపాలు ఉత్పన్నమయ్యాయి. దీంతో ఆయా విమానాలను అధికారులు అత్యవసరంగా ఎక్కడికక్కడ నిలిపేశారు. కొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం దాదాపు 3 గంటలు ఆలస్యమైంది ఎయిర్ ఇండియా విమానం బుధవారం ఉదయం 11:40 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరాల్సి ఉంది. అయితే, మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఆలస్యానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాగా, జూన్ 12న లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని బీజే మెడికల్ హాస్టల్‌పై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత ఎయిర్ ఇండియాకు చెందిన అనేక విమానాల్లో సాంకేతిక సమస్యలు బయటపడ్డాయి. దీంతో బోయింగ్ 787 విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు, కొన్ని సర్వీసుల రద్దు తదితర అంశాలపై డీజీసీఏ దృష్టి సారించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి విమానాల నిర్వహణా సామర్థ్యంపై సమీక్షించింది. అవన్నీ భద్రతా పరమైన తనిఖీలకు అనుగుణంగానే ఉన్నాయని, బోయింగ్ 787 విమానాల నిఘాలో ఎలాంటి పెద్ద భద్రతా సమస్యలు తలెత్తలేదని డీజీసీఏ తెలిపింది.

## 'డబ్బులిచ్చి ఆమెతో ఎవరైనా శృంగారం చేయొచ్చు'

### శాడిస్ట్ భర్తకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరణ




**న్యూఢిల్లీ-నవభూమి:** భార్యను సరిగా చూసుకోకపోవడమేగాక పలు విధాలుగా చిత్రహింసలు పెట్టి, ఇతరులతో శృంగారానికి బలవంతం చేసిన భర్తకు బెయిలు ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. నిందితుడిపై అత్యాచారం, సామూహిక అత్యాచార యత్నం, లైంగిక వేధింపులు, క్రూరమైన ప్రవర్తన, విశ్వాసాన్ని భంగపరచడం లాంటి అభియోగాలు నమోదై ఉన్నందున అతడికి బెయిల్ ఇచ్చేందుకు కోర్టు ససేమిరా అంది.ఇది సాధారణ వైవాహిక వేధింపుల కేసు కాదని నిందితుడి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ గిరీశ్ కథపాలియా వ్యాఖ్యానించారు. కేసు వివరాల ప్రకారం.. మరిది లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పినా భర్త నిర్లక్ష్యం చేసేవాడని, మాట వినకపోతే బ్లేడుతో నా చేతులను గాయపర్చి అలాగే వంట చేయించేవాడని, హోటల్‌కు తీసుకువెళ్లి స్నేహితులతో శృంగారంలో పాల్గొనమని బలవంతం చేస్తే తప్పించుకొని వచ్చానని బాధితురాలు ఫిర్యాదు చేసింది.నిందితుడు తన భార్య ఫొటోలతో నకిలీ ఇన్‌స్టా ఐడీ సృష్టించి.. 'డబ్బులిచ్చి ఎవరైనా శృంగారంలో పాల్గొనవచ్చు' అంటూ ఆన్‌లైన్ ఆఫర్ ప్రకటించినట్లు బాధితురాలు కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొన్న హైకోర్టు నిందితుడికి బెయిలు మంజూరుకు నిరాకరించింది. అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## అపహరించిన గ్రామస్తులను విడుదల చేసిన మావోయిస్టులు..!

**కొత్తగూడెం -నవభూమి:** ఇన్‌ఫార్మర్ నెపంతో ముగ్గురిని హతమార్చి, 12 మందిని మావోయిస్టులు అపహరించిన సంగతి తెలిసిందే. అపహరించిన 12 మంది గ్రామస్తులను ఇవాళ ఉదయం విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పెద్దకొర్మ గ్రామంలో లొంగిపోయిన మావోయిస్టు దినేష్ మడివి బంధువులైన ముగ్గురిని మంగళవారం సాయంత్రం పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య చేశారు. పెద్దకొర్మ గ్రామానికి చెందిన 12 మందిని మావోయిస్టులు అపహరించారు. ఇదిలా ఉండగా మావోయిస్టులు అపహరించుకు వెళ్ళిన గ్రామస్తులని బుధవారం ఉదయం విడుదల చేసినట్లుగా తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ అధికారులు ధ్రువపరచాల్సి ఉంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్
గురువారం
19 । జూన్ । 2025





## వెంట్రుకలు రాలుతున్నాయా..

వెంట్రుకలు ఊడడం, పెరగడం సహజం. అయుతే కొన్ని సందర్భాల్లో ఊడిపోవడమే తప్ప, తిరిగి పెరిగే పరిస్థితి ఉండదు. అయితే వెంట్రుకలు అడపాదడపా రాలుతూనే ఉంటాయి కాబట్టి దాన్ని సమస్యగా పరిగణించాలో, లేదో తెలియక అయోమయానికి గురవుతూ ఉంటాం. నిజానికి దువ్వినప్పుడు, తలస్నానం చేసినప్పుడు రాలిపోయే 10 నుంచి 15 వెంట్రుకలను చూసుకుని కంగారు పడిపోకూడదు. తలలో ఒకే చోట వెంట్రుకలు కుచ్చులా ఊడిపోవడం, ప్యాచ్‌లాగా ఏర్పడడం, మొటిమలు లాంటివి తలెత్తినా,రోజుకు వందకు మించి వెంట్రుకలు రాలిపోతున్నా వెంటనే అప్రమత్తం కావాలి. అయితే కొన్ని సందర్భాల్లో తాత్కాలికంగా వెంట్రుకలు రాలతాయి. ఎప్పుడంటే...వైరల్ జ్వరాలు: ఈ జ్వరాలు వచ్చి తగ్గిన తర్వాత కూడా వెంట్రుకలు రాలతాయి. ఇలాంటి సందర్భాల్లో ఆందోళనపడవలసిన అవసరం లేదు. మాంసకృత్తులతో కూడిన పోషకాహారం తీసుకోగలిగితే ఈ పరిస్థితి నెమ్మదిగా సర్దుకుంటుందిప్రసవానంతరం: ప్రసవం తర్వాత కూడా వెంట్రుకలు రాలతాయి. ఇది సహజం. అయితే సప్లిమెంట్లతో, పౌష్టికాహారంతో ఈపరిస్థితిని చక్కదిద్దుకోవచ్చుథైరాయిడ్: వెంట్రుకలు రాలడంతో పాటు అకారణంగా బరువు తగ్గినా, పెరిగినా థైరాయిడ్ సమస్యగా అనుమానించి వైద్యులను కలవాలి పిల్లల్లో: సాధారణంగా పిల్లల్లో పోషకాహార లోపాల వల్ల వెంట్రుకలు రాలతాయి. కాబట్టి ఇనుము ఎక్కువగా ఉండే నట్స్, పప్పుధాన్యాలు, గుడ్లు, మాంసాహారం ఇవ్వాలి



# ఆమె జీవితం పాఠమైంది



ధనుజ కుమారి... చదివింది తొమ్మిదో తరగతే. కానీ డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆమె జీవితం ఇప్పుడు పాఠ్యగ్రంథం. ఈ పారిశుధ్య కార్మికురాలు... ఒక మురికివాడతో పెనవేసుకున్న తన జీవితాన్ని అక్షరబద్ధం చేశారు.



ఆమె జీవితం పాఠమైంది
ధనుజ కుమారి... చదివింది తొమ్మిదో తరగతే.
కానీ డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆమె జీవితం ఇప్పుడు పాఠ్యగ్రంథం.
ఈ పారిశుధ్య కార్మికురాలు... ఒక మురికివాడతో పెనవేసుకున్న
తన జీవితాన్ని అక్షరబద్ధం చేశారు.
పేదరికం, వివక్షల మధ్య నలిగిపోతున్న జనం వేదనను
**తన గొంతుతో చాటిచెబుతున్నారు.**

"తిరువనంతపురం రాజ్‌భవన్. రోజూ నా వృత్తిలో భాగంగా ఆ పక్కనుంచే వెళ్తాను. కానీ ఈ ఏడాది ఆగస్టు పదిహేనో తేదీన... మొదటిసారిగా ఆ భవనంలోకి... ప్రత్యేక అతిథిగా, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆహ్వానంతో అడుగుపెట్టాను. నేను, నా కుటుంబ సభ్యులు లోపలికి వెళ్ళగానే... గవర్నర్ నవ్వుతూ పలకరించారు. మా యోగక్షేమాలు తెలుసుకున్నారు. "మీరు శక్తిమంతమైన మహిళ' అంటూ నన్ను ప్రశంసించారు. సమాజంలో చాలామంది తోటి మనిషిగానైనా పరిగణించని నాకు... ఇంతకన్నా గొప్ప గౌరవం ఏముంటుంది? గవర్నర్ ఎదుట నా భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయాను. ఒక్కసారిగా నా జీవితమంతా కళ్ళముందు కదిలింది.

**ప్రతిరోజూ పోరాటమే...**

మాది తిరువనంతపురంలోని చెంగల్‌చూలా (ప్రస్తుతం రాజాజీనగర్) మురికివాడ. నిమ్నకులానికి చెందిన కుటుంబంలో పుట్టాను. తీవ్రమైన పేదరికంలో నా బాల్యం సాగింది. రెసిడెన్షియల్ స్కూళ్ళలో తొమ్మిదో తరగతి వరకూ చదివాను. ఒకసారి డైరీ గురించి క్లాసులో మా టీచర్ చెప్పారు. 'నేను కూడా రాస్తే బాగుంటుంది కదా?' అనుకున్నాను. కొన్నాళ్ళపాటు నా దినచర్యను అందుబాటులో ఉన్న కాగితాల మీద రాసుకొనేదాన్ని. వాటిని ఏం చెయ్యాలో నాకు తెలీదు. అందుకే కొన్నాళ్ళకు చింపి పారేసేదాన్ని. అయితే భావాలను కాగితం మీద పెట్టడం మాత్రం అలవాటయింది. ఇంట్లో పరిస్థితుల వల్ల చదువు ఆపేశాను. పద్నాలుగేళ్ళ వయసులో పెళ్ళయింది. నా భర్త సతీశ్ వాద్య కళాకారుడు. చెంగల్‌చూలాలోనే మా కాపురం. నా భర్తకు వచ్చే ఆదాయం చాలేది కాదు. నేను కూడా చిన్న చిన్న పనులు చేస్తూ ఉండేదాన్ని. తరువాత మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలుగా చేరాను. కూలీ నాలీ చేసుకొనే వారు ఎక్కువగా ఉండే మా మురికివాడ ఒకప్పుడు నేర కార్యకలాపాలకు పేరు పడింది. అక్కడ జీవితం ప్రతిరోజూ పోరాటమే. కులం, రంగు, మతం... ఇలా ప్రతి విషయంలోనూ మేము వివక్ష ఎదుర్కొంటూనే ఉంటాం. ఇప్పుడు నాకు 48 ఏళ్ళు. నా కళ్ళముందు తిరువనంతపురం ఎంతో మారింది. ఎన్నో ఆధునిక సౌకర్యాలు వచ్చాయి. కానీ చెంగల్‌చూలా మాత్రం అలాగే ఉంది. రీసెర్చ్ పేరుతో, ప్రాజెక్టుల పేరుతో మా ప్రాంతానికి ఎందరో వస్తూ పోతూ ఉంటారు. కానీ ఎలాంటి ప్రగతీ ఉండదు. ఇది సహజంగానే మాకు ఆగ్రహం కలిగిస్తుంది. కానీ మా ఆవేదననైనా, ఆగ్రహాన్నైనా వ్యక్తం చేసే అవకాశాలు చాలా తక్కువ. అయితే అలాంటి ఒక అవకాశం నాకు ఊహించని విధంగా దొరికింది.

**చర్చ కోసం, మార్పు కోసం...**


ఎప్పుడూ వార్తల్లో ఉండే చెంగల్‌చూలాలో కొన్నేళ్ళ క్రితం రైటర్స్ మీట్ జరిగింది. స్థానికులను కూడా మాట్లాడాలని ఆహ్వానించారు. నేను కూడా మా పరిస్థితుల గురించి చెప్పాను. సమావేశం పూర్తయ్యాక... రచయిత సత్యన్ నన్ను పిలిచారు. "మీ మాటల్లో కోపం ఉంది. దాన్ని అక్షరాల్లో పెడితే బాగుంటుంది. ఇక్కడి మీ జీవితానుభవాల గురించి ఒక పుస్తకం రాయండి. మిగిలిన ప్రాంతాలవారు ఈ కాలనీ గురించి చదివినప్పుడు... అది సామాజికమైన చర్చకు, తద్వారా మార్పునకు దోహదం చేస్తుంది" అని అన్నారు. "మీరు తప్పకుండా రాయాలి. ఏవైనా సలహాలు కావాలంటే ఫోన్ చెయ్యండి" అంటూ తన వివరాలు ఇచ్చారు. కొన్నాళ్ళు ఆలోచించాక... నా అనుభవాల్ని రాయడం ప్రారంభించాను. ఆ సంగతే సత్యన్ గారికి చెప్పాను. "ఒక ఎడిటర్ ఉన్నారు. మీరు ఎలా రాసినా... దాన్ని చక్కటి భాషలో మార్చి రాస్తారు" అని ఆయన సూచించారు. "వద్దు సార్! నేను చదివింది తొమ్మిదో తరగతే. నా పుస్తకంలో భాష ఆ స్థాయిలోనే ఉండాలి" అని చెప్పాను. ఆయన కూడా సరేనన్నారు. కొన్ని నెలల్లో నా పుస్తకాన్ని పూర్తి చేశాను. దానికి 'చెంగల్‌చూలయిల్ ఎంతె జీవితమ్' (చెంగల్‌చూలాలో నా జీవితం) అని పేరు పెట్టాను. నేను ఊహాశక్తి, సృజనాత్మకత ఉన్న రచయితను కాదు. సాహిత్య భాషలో రాయడం నాకు చేతకాదు. నాకు ఎదురైన సంఘటనలు, నేను ఎదుర్కొన్న కష్టాలు, పడిన వేదనలు, సంతోషకరమైన రోజులు, నేను ధరించిన దుస్తులు, తిన్న తిండి, తిరిగిన ప్రదేశాలు... ఇలా ప్రతిదీ నాకు వచ్చిన భాషలో రాశాను. ఇది సాహిత్యం కాదు. నా జీవితం... ఒక విధంగా నా చుట్టూ ఉన్న సమాజం జీవితం

అటు గుర్తింపు, ఇటు ఈసడింపులు...2014లో సిందా పబ్లికేషన్స్ నా రచనను పుస్తక రూపంలోకి తెచ్చింది. దానికి వచ్చిన స్పందన నేను ఎన్నడూ ఊహించనిది. తద్వారా ఎందరో ప్రముఖులు నాకు పరిచయం అయ్యారు. "మీ రచన సహజంగా ఉంది. మీకు ఎదురైన సంఘటనలను నిక్కచ్చిగా వెల్లడించారు" అనే అభినందనలు... "మా గొంతు వినిపించావు" అంటూ స్థానికుల ఆత్మీయ వచనాలు... అన్నిటికన్నా సంతోషం కలిగించిన విషయమేమిటంటే "ఈ పుస్తకంలో భిన్నమైన అనుభవాలు ఉన్నాయి. ఈ తరానికి ఇది ఒక స్ఫూర్తిమంతమైన కథ..." అంటూ దాన్ని ఇటీవలే కేరళలో అతి పెద్ద విశ్వవిద్యాలయమైన 'కాలికట్ యూనివర్సిటీ' ఎంఏ సిలబస్‌లో, 'కన్నూర్ యూనివర్సిటీ' బీఏ సిలబస్‌లో చేర్చారు. సామాజిక వివక్ష గురించి విశ్వవిద్యాయాల్లో బోధించడం చాలా మంచి విషయం. దీనివల్ల రాబోయే తరంలోనైనా మంచి మార్పు వస్తుందని నా ఆశ. ఇప్పుడు మరో పుస్తకం రాసే పనిలో ఉన్నాను. అది కూడా చెంగల్‌చూలా గురించే. ఇక, నా వ్యక్తిగత విషయాలకు వస్తే... ప్రస్తుతం ఘన వ్యర్థాల నిర్వహణ కోసం 'హరిత కేరళం' ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన 'హరిత కర్మ సేన'లో శానిటరీ వర్కర్‌గా ఉంటున్నాను. రోజూ ఇంటింటికీ వెళ్ళి చెత్త సేకరించే ఆ వృత్తే అప్పుడూ ఇప్పుడూ నా జీవనాధారం. మా ఇద్దరు అబ్బాయిలు నిధీశ్, సుధీశ్ కూడా వాద్య కళాకారులే. స్థానిక మహిళల కోసం 'వింగ్స్ ఆఫ్ విమెన్' అనే సంస్థను, దానికి అనుబంధంగా ఒక గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నాను. సామాజిక కార్యక్రమాల్లో మహిళలను భాగస్వాముల్ని చేస్తున్నాను. మన సమాజంలో వివక్ష ఇంకా పాతుకొనే ఉంది. మా అబ్బాయిలు కూడా చేదు అనుభవాలు ఎన్నో ఎదుర్కొన్నారు. రచయిత్రిగా గుర్తింపు ఒకవైపు, అట్టడుగు కులానికి చెందినదానిగా ఈసడింపులు మరొకవైపు నాకు ఎదురవుతూనే ఉన్నాయి. అవి లేని సమాజం రావాలి. అందరూ హుందాగా, గౌరవంతో, తమ శ్రమకు తగిన గుర్తింపుతో బతకాలి. అదే **నా కల."**

అక్కడ జీవితం ప్రతిరోజూ పోరాటమే. కులం, రంగు, మతం... ఇలా ప్రతి విషయంలోనూ మేము వివక్ష ఎదుర్కొంటూనే ఉంటాం. ఇప్పుడు నాకు 48 ఏళ్ళు. నా కళ్ళముందు తిరువనంతపురం ఎంతో మారింది. కానీ చెంగల్‌చూలా మాత్రం అలాగే ఉంది. రీసెర్చ్ పేరుతో, ప్రాజెక్టుల పేరుతో మా ప్రాంతానికి ఎందరో వస్తూ పోతూ ఉంటారు. కానీ ఎలాంటి ప్రగతీ ఉండదు.

**-సహాయ మీడియా**

# ఇల్లు చూడచక్కగా




రోజూ ఆఫీసుకు వెళ్లే హడావుడిలో అవసరం కోసం తీసిన వస్తువులను పక్కన పడేసి వెళ్తూ ఉంటాం. ఇలా తీసిన వస్తువులను కొంచెం ఓపిక చేసుకుని వాడిన వెంటనే యథాస్థానంలో పెట్టేస్తే ఇల్లు శుభ్రంగా ఉంటుంది.

హడావుడిలో బట్టలను ఎలా పడితే అలా లాగుతాం. అది బాలేదు ఇది బాలేదు అని తేల్చుకోలేక మార్చుతూ ఉంటాం. దీంతో అల్మారా చిందరవందరగా మారుతుంది. ఇలా కాకుండా ఉండాలంటే ముందు రోజు రాత్రే రేపు వేసుకునే బట్టలను నిర్ణయించుకుని అల్మారాలోంచి బయటకు తీసి పెట్టుకోవాలి.

షాపింగ్‌కు వెళ్లినప్పుడు నచ్చింది అనో, తక్కువ రేటు అనో అనవసర వస్తువులను కొంటుంటాం. ఆ తర్వాత వాటికి స్థలం లేక ఎక్కడో ఒక దగ్గర ఇరికిస్తూ ఉంటాం. ఇలాంటి వాటివల్ల ఇల్లు గందరగోళంగా మారుతుంది. అవసరమైతేనే ఏద్కైనా కొనడం మంచిది.

ఇంట్లో వాడని వస్తువులను, అనవసరవైన వాటిని, పాత వాటిని అవసరంలో ఉన్న వారికి ఇవ్వాలి లేదా పడెయ్యాలి.

మూడు నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి వాటిని వేరు చేయడం వల్ల ఇంట్లో చెత్త తగ్గుతుంది. కొత్త వస్తువులకు స్థలం దొరుకుతుంది.

తరచూ వాడే వస్తువులను అందుబాటులో పెట్టుకోవాలి. అప్పుడప్పుడు మాత్రమే వాడే వాటిని లోపలి వైపు పెట్టుకోవాలి.



# శరీరం నుంచి దుర్వాసన



రోజుకు రెండుసార్లు తప్పనిసరిగా గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. సబ్బుతో కాకుండా సున్నిపిండి లేదా కుంకుడు రసంతో శరీరాన్ని రుద్దుకుంటే చర్మ రంధ్రాలు పూర్తిగా శుభ్రమవుతాయి. హానికారక బ్యాక్టీరియాలు కూడా తొలగి సమస్య చాలావరకు తీరుతుంది.తల, చెవుల వెనక భాగం, మెడ, పాదాల మీద ఎక్కువగా చెమట పడుతూ ఉంటుంది. దీనివల్ల కూడా శరీరం నుంచి దుర్వాసన రావచ్చు. స్నానం చేసేటప్పుడు ఈ భాగాలను ప్రత్యేకంగా శుభ్రం చేసుకోవాలి.స్నానం చేసిన తరవాత పొడిగా పరిశుభ్రంగా ఉన్న దుస్తులను మాత్రమే ధరించాలి. ఒకసారి వేసుకున్న బట్టల మీద చెమట, దుమ్ము, ధూళి చేరి ఉంటాయి. ఇవి దుర్వాసనకు కారణం కావచ్చు. ఇలాంటి దుస్తులను ఉతకకుండా మరోసారి వేసుకోకూడదు.ఈ సమస్య ఉన్నవారు లేత రంగుల్లో పలుచగా ఉండే కాటన్ బట్టలు వేసుకోవడం మంచిది. నైలాన్, సిల్క్ బట్టలు అలాగే మందంగా ఉండే వాటిని వేసుకుంటే గాలి ఆడక చెమట పెరిగి శరీరం నుంచి వాసన వస్తుంది. వీలైతే ఆరు గంటలకు ఓసారి బట్టలను మార్చుకోవడం మంచి ఫలితాన్ని ఇస్తుంది.


దుస్తులను ఉతికిన తరవాత వాటిని గాలి తగిలేలా ఆరేయాలి. పొడిగా ఆరిన తరవాతనే వాటిని మడతపెట్టాలి. బట్టలు సరిగా ఆరకపోతే ఒక్కోసారి వాటి నుంచి దుర్వాసన వస్తూ ఉంటుంది. వీటిని అలాగే ధరిస్తే శరీరానికి చెడు వాసన పడుతుంది.

పాదాలకు ధరించే సాక్స్, కాన్వాస్ షూస్ లాంటివాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

సెంట్లు, పెర్ఫ్యూమ్‌లను ఎక్కువగా ఉపయోగించకూడదు. ఇవి సమస్యను మరింత పెంచుతాయి.

ఒక్కోసారి ఆహారపు అలవాట్లు కూడా సమస్యకు కారణం కావచ్చు. ఉల్లి, వెల్లుల్లి, మాంసాహారం ఎక్కువగా తీసుకోకూడదు. జింక్, మెగ్నీషియం, పీచు పదార్థాలు ఉండే ఆహారాన్ని తరచూ తీసుకోవడం మంచిది.

# ఆరోగ్య సల్ఫర్..!



గుడ్లలో ప్రోటీన్లతో పాటు సల్ఫర్ కూడా అధికంగా ఉంటుంది. గుడ్డును ఉడికించి తినడం వల్ల ప్రోటీన్లు, ఖనిజాలు శరీరానికి అందుతాయి.

-వెల్లుల్లి, ఉల్లి, ఉల్లికాడలు, కేసరము వంటి కూరగాయల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది. పెద్దపేగు, ఊపిరితిత్తులు, ఆహార నాళాల్లో క్యాన్సర్ కణాల వ ృద్ధిని నిలువరిస్తుంది.

-అవిసె గింజల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ అత్యధికంగా ఉంటాయి. ఎమినో ఆమ్లాల వల్ల మెదుడు, కాలేయం మంచిగా పనిచేస్తాయి.

-చిక్కుళ్లు, ఎండిన బీన్స్, సోయా బిన్స్ వంటి ధాన్యాల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది.

## బరువు పెరగడం లేదా?



మీ పిల్లలు పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్నారా? కండ పుష్టిలేక నీరసించిపోతున్నారా? అయితే ప్రోటీన్లు శరీరానికి అధికంగా అందించే ఈ ఆహారం పెట్టండి.

-పాల ద్వారా లభించే వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు కండపుష్టికి సాయపడుతాయి. పిల్లల ఆహారంలో వెన్నను భాగం చేస్తే సులభంగా బరువు పెరుగుతారు.

-పాలు, మీగడలో కూడా అధిక కేలరీలు ఉంటాయి. ప్రతిరోజూ రెండు గ్లాసుల పాలు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. తినడానికి ఏమైనా ఇవ్వాలనుకుంటే త ృణధాన్యాలు, మీగడ ఉండేలా చూసుకోండి.

-తక్కువ ధరలో అధిక మాంసక ృత్తులు అందించే ఆహారం కోడిగుడ్లు. రోజువారీ ఆహారంలో గుడ్డును చేర్చితే బరువు పెరుగడమే కాదు.. తెలివితేటలు కూడా పెరుగుతాయి.

-అధిక కేలరీలు ఉండి తక్షణమే శక్తినిచ్చే పండు అరటి. ఇవి పిండి పదార్థాలను అందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన కొవ్వును పెంచుతాయి.

-చికెన్ కండరాలను పెంచడంలో సాయపడుతుంది. తక్కువ బరువుతో బాధపడే చిన్నారులకు రోజూ అవసరమైనంత చికెన్ తినిపించాలి.-అవకాడో పండులో ఉండే కొవ్వు, పోషకాలు పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయి. క్రమం తప్పకుండా ఇవి తినడం వల్ల బరువు పెరుగుతారు.



## లాభాల బాటలో దేశీయ సూచీలు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..



**ముంబై-నవభూమి:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే బాటలో దేశీయ సూచీలు కూడా ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. మొదట నష్టాల్లో మొదలైన సూచీలు ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం ముగింపు (81, 583)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఒక దశలో ఏకంగా 300 పాయింట్లకు పైగా లాభపడి 81, 858 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం మళ్లీ కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 81, 725 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 54 పాయింట్ల లాభంతో 24, 907 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఇండస్ ఇండ్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, యూనో మిండా, అవెన్యూ సూపర్‌మార్కెట్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హిందుస్థాన్ జింక్, మ్యాక్స్ హెల్త్‌కేర్, పీబీ ఫిన్‌టెక్, టొరెంట్ ఫార్మా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 118 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 144 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.31గా ఉంది.

## దిగొచ్చిన పుత్తడి.. తులంపై రూ.1,200 తగ్గుదల..

### లక్ష రూపాయలకు ధర



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం ధరలు దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.1,200 దిగొచ్చి రూ.1,00, 170గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర లక్ష రూపాయల దిగువకు పడిపోయింది. పదిగ్రాముల ధర రూ.1,100 తగ్గి రూ.99,450కి చేరుకున్నది. ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో మదుపరులు అప్రమత్తతకు మొగ్గుచూపారని, దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆభరణాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. కానీ, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. కిలో వెండి రూ.100 అందుకొని రూ.1,07,200కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,380.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, వెండి 36.47 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు తన పరపతి సమీక్ష సమావేశం కంటే ముందురోజు అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడం విశేషమని గాంధీ చెప్పారు. అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం కూడా ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు.

## ఎన్ఎస్ఈలో మంగళవారం బీఎస్ఈలో గురువారం



**న్యూఢిల్లీ-నవభూమి::** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)లో ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజులు మారబోతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు గురువారం కాగా, మంగళవారానికి మార్చేందుకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. అలాగే, బీఎస్ఈలో ప్రస్తుతం ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు మంగళవారం కాగా, గురువారానికి మారనుంది. 2025 సెప్టెంబరు 1న లేదా ఆ తర్వాత ముగియనున్న కొత్త ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టులన్నింటికీ ఈ మార్పు వర్తించనుంది. ఆగస్టు 31న లేదా అంతకంటే ముందు ముగియనున్న కాంట్రాక్టులకు మాత్రం ప్రస్తుత ముగింపు షెడ్యూలే వర్తిస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలు స్పష్టం చేశాయి. వచ్చే నెల 1 నుంచి ఇండెక్స్ ఫ్యూచర్స్‌పై కొత్త వీక్లీ కాంట్రాక్టులను ప్రవేశపెట్టబోవడం లేదని బీఎసఈ వెల్లడించింది. అలాగే, ఇప్పటికే ప్రవేశపెట్టిన కాంట్రాక్టుల్లో లాంగ్ డేటెడ్ ఇండెక్స్ ఆప్షన్‌తో కూడిన వాటికి కూడా ప్రస్తుత షెడ్యూల్‌లో మార్పు ఉండదని ఎక్స్ఛేంజీలు తెలిపాయి.ముగింపు రోజుల్లో మార్పు ప్రక్రియ సాఫీగా జరిగేందుకు వీలుగా ఎక్స్ఛేంజీలు సమగ్ర వివరాలతో కూడిన సర్క్యులర్‌ను త్వరలోనే విడుదల చేయనున్నాయి. ఎక్స్ఛేంజీల్లో అన్ని ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజును మంగళవారం లేదా గురువారానికి పరిమితం చేయాలంటూ గత నెలలో సెబీ ఆదేశించింది. అలాగే, ఏదైనా కాంట్రాక్టును ప్రవేశపెట్టేటప్పుడు లేదా ముగింపు రోజును మార్చేటప్పుడు తన అనుమతి తీసుకోవాలని ఎక్స్ఛేంజీలను సెబీ కోరింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టు ముగింపు రోజుల్లో ఎక్స్ఛేంజీలు కోరిన మార్పులకు సెబీ తాజాగా ఆమోదం తెలిపింది.

## హైదరాబాద్ టు అడిస్ అబాబా




**హైదరాబాద్-నవభూమి:** ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్.. హైదరాబాద్ నుంచి అడిస్ అబాబాకు నేరుగా విమాన సర్వీస్‌ను ప్రారంభించింది. మంగళవారం నుంచి ఈ డైరెక్ట్ విమాన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఇంటర్నేషనల్ సర్వీసెస్) టెక్లెహమ్మనోత్ జీ యోహన్నెస్ తెలిపారు. హైదరాబాద్ నుంచి వారానికి మూడు సార్లు (సోమ, బుధ, శనివారం), అడిస్ అబాబా నుంచి మంగళ, గురు, శని వారాల్లో ఈ విమాన సర్వీసను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఇథియోపియా ఎయిర్‌లైన్స్ ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై నగరాల నుంచి వారానికి 50 ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులను నిర్వహిస్తోందన్నారు.వృద్ధికి అపార అవకాశాలు: భారత్‌లో మెడికల్ టూరిజం శరవేగంగా వృద్ధి చెందుతూ వస్తుండటం ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్‌కు ఎంతగానో కలిసిరానుందని యోహన్నెస్ తెలిపారు. ఇందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లోని హాస్పిటల్స్‌కు ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే రోగులకు ప్రత్యేక సేవలను అందించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం ప్రధాన హాస్పిటల్స్‌తో ఇప్పటికే చర్చలు సాగిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మెడికల్ టూరిజం ప్యాకేజీ పేరుతో ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. దీంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నట్లు యోహన్నెస్ తెలిపారు. కాగా హైదరాబాద్ నుంచి పూర్తి స్థాయిలో కార్గో సేవలను ప్రారంభించాలని చూస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో పాక్షికంగా ఫార్మా ఉత్పత్తులను రవాణా చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో ఫార్మా సహా ఐటీ సంబంధిత ఎగుమతి సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు.

# అదృష్టం అంటే వీరిదే.. వరుసగా 17 రోజులుగా లాభాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్ ఒడుదుడుకులతో సాగుతున్నప్పటికీ కెమికల్స్ రంగానికి చెందిన కామ్లిన్ ఫైన్ సైన్సెస్ షేర్లు దూసుకెళ్తున్నాయి. ఏప్రిల్ నెలలో రూ.128 వద్ద ఉన్న షేరు ధర, ప్రస్తుతం రూ. 312 స్థాయికి చేరుకుంది. కేవలం రెండు నెలల కాలంలోనే ఏకంగా 145 శాతం వృద్ధి నమోదు చేసింది. తమ ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిపించింది. గత 17 రోజులుగా వరుసగా లాభాల్లోనే కొనసాగుతుండడం గమనార్హం. మరి ఈ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.గత ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించిన మార్చి త్రైమాసిక ఫలితాలు వెలువడిన తర్వాత షేరు ధర ఒక్కసారిగా పెరిగింది. కంపెనీ నష్టాల నుంచి లాభాల బాట పట్టడం, బ్లెండ్స్, అరోమా వ్యాపారాలు వృద్ధి చెందడం ఇందుకు ప్రధాన కారణం. ఇదే ఊపు కొనసాగితే షేరు ధర మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కామ్లిన్ ఫైన్ సైన్సెస్ షేర్లు ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో దూసుకుపోతున్నాయి. స్వల్ప వ్యవధిలో షేర్ విలువ భారీగా పెరిగింది. ఏప్రిల్ నెల నుంచి చేస్తే దాదాపు 145 శాతం పెరిగింది. సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో ఈ షేరు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి రూ. 324ను తాకింది. గత 3 సంవత్సరాల్లో 200 శాతం, గత 5 సంవత్సరాలలో 600 శాతం మేర లాభాలు అందించింది.

మే 26న మార్చి క్వార్టర్ ఫలితాలు విడుదల చేసిన తర్వాత ఈ షేరు ధర భారీగా పెరిగింది. కేవలం 17 ట్రేడింగ్ సెషన్స్‌లోనే 62 శాతం లాభాలు ఇచ్చింది. వరుసగా ఆరు క్వార్టర్ల నష్టాల తర్వాత మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభాన్ని నమోదు చేయడంతో ఇన్వెస్టర్లను ఆకర్షించింది. ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు ఎగబడుతున్నారు. దీంతో వరుస సెషన్లలో లాభాల్లో కొనసాగుతోంది.అరోమా ఇంగ్రిడియంట్స్ విభాగం కూడా వృద్ధి పథంలో కొనసాగుతోంది. వాణిలిన్ ధరల పెరుగుదల కారణంగా %ఖీ%25లో రూ. 176 కోట్ల ఆదాయం అందుకుంది. అమెరికా, యూరోపియన్ యూనియన్‌లో యాంటీ-డంపింగ్ డ్యూటీలు విధించడం వల్ల రాబోయే 3-4 త్రైమాసికాల్లో ఈ విభాగం మరింత వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం 45-50 శాతం ఉన్న వాణిలిన్ సామర్థ్యాన్ని రాబోయే రెండేళ్లలో పూర్తి స్థాయికి పెంచాలని కామ్లిన్ యోచిస్తోంది. దీనివల్ల యూనిట్ ధర తగ్గుతుంది. బలమైన బ్లెండ్స్ వ్యాపారం, పెరుగుతున్న వాణిలిన్ ధరలు లాభదాయకతను పెంచుతాయని

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త




**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) పూర్తిగా డిజిటల్, మరింత పారదర్శకంగా చేసేందుకు కేంద్రం చాలా మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొత్త HMIS పోర్టల్, మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా లబ్ధిదారులు అపాయింట్‌మెంట్ బుకింగ్, ఇ-కార్డ్ డౌన్‌లోడ్ సహా వైద్య సేవలను ఇంటి నుంచే పొందవచ్చు. ఈ సంస్కరణలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తాయి. కొత్త మార్గదర్శకాలు వైద్య పరికరాల ఆమోదం ప్రక్రియను ఆన్‌లైన్‌లో, ప్రత్యేకమైన పాన్-ఆధారిత ఐడీ, చెల్లింపు ప్రక్రియను పూర్తిగా డిజిటల్‌గా చేస్తాయి. ఇది ఆరోగ్య పథకం సేవలను గతంలో కంటే సరళంగా, సురక్షితంగా, మరింత విశ్వసనీయంగా చేస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల హెల్త్ స్కీమ్ కోసం సరికొత్త పోర్టల్ www.cghs.mohfw. gov.inప్రారంభించింది. దీంతో పాటు, వినియోగదారులకు అనుకూలమైన మొబైల్ యాప్ తీసుకొచ్చింది. తద్వారా అపాయింట్‌మెంట్ బుకింగ్, ఇ-కార్డ్ డౌన్‌లోడ్, మొబైల్ నుంచే రిపోర్ట్స్ పొందడం వంటి కీలకమైన సేవలు పొందవచ్చు. ఇకపై రిటైర్డ్ ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో క్యూలో నిలబడవలసిన అవసరం లేదని, వారు మొబైల్ నుంచే డిజిటల్ సేవలు పొందవచ్చని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది.ప్రతి లబ్ధిదారునికి ఆధార్ మాదిరిగా పాన్ నంబర్ లింక్ అయిన ప్రత్యేక CGHS% ఐడీ కార్డును పొందుతారు. ఇది హెల్త్ స్కీమ్‌లో జరుగుతోన్న మోసాలను అరికడుతుంది, అలాగే రికార్డులు ఒకే చోట ఉండేలా చేస్తుంది. గతంలో లబ్ధిదారులు ప్రతిసారీ తమ సీజీహెచ్ఎస్ కార్డ్‌ను పునరుద్ధరించేందుకు పాత రికార్డులను చూపించాల్సి వచ్చేది. ఇప్పుడు, ఒకే ప్రత్యేక , మొత్తం కుటుంబ రికార్డులను ఒకే క్లిక్‌తో యాక్సెస్ చేయవచ్చు.

పాత భారత్ కోష్ పోర్టల్‌ను మూసివేశారు. ఇప్పుడు CGHS కంట్రిబ్యూషన్ లేదా పునరుద్ధరణ రుసుములను కొత్త CGHS పోర్టల్‌లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. పేమెంట్లు వెంటనే ధ్రువీకరిస్తారు. పేమెంట్ రసీదుతో సీజీహెచ్ఎస్ కార్యాలయానికి వెళ్లవలసిన అవసరం లేదు. వాపసు సమస్య లేదు, ఆలస్యం ఉండదు ప్రతిదీ వెంటనే పూర్తవుతుంది. గతంలో, లైఫ్ సేవింగ్ కిట్స్ పొందడానికి, డాక్యుమెంట్లను చాలాసార్లు సమర్పించి, ఆమోదం కోసం వేచి ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ పరికరాలన్నింటికీ ఆన్‌లైన్ దరఖాస్తు, ఆమోదం సౌకర్యం తీసుకొచ్చింది. రాత్రిపూట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్న CGHS కార్డ్‌హోల్డర్‌లు ఇప్పుడు 20 రోజులకు బదులుగా ఐదు రోజుల్లోనే CGHS కోసం ఆమోదం పొందవచ్చు. అది కూడా వారి ఇంటి ధ్రువీకరణ స్టేటస్ గురించి మొబైల్ ఎస్ఎంఎస్, ఇమెయిల్ ద్వారా పొందవచ్చు. CGHS ఇకపై 'ప్రభుత్వ పథకం' కాదు, 'డిజిటల్ హెల్త్ పార్టనర్' అని కేంద్రం పేర్కొంది. CGHS లబ్ధిదారులు, ఇప్పుడు కొత్త పోర్టల్‌కు లాగిన్ చేసి, పాన్‌కార్డుతో లింక్ చేసుకోవాలని, మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరింది.

## టీసీఎస్‌లో కొత్త బెంచ్ రూల్స్





**న్యూఢిల్లీ-నవభూమి:** ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగులకు కొత్త బెంచ్ రూల్స్ ప్రకటించింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఏ ఉద్యోగి ఇక ఏటా 35 రోజులకు మించి బెంచ్ మీద ఉండడాన్ని అనుమతించరు. ఈ నెల 12 నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ప్రాజెక్టులు (పని) లేక ఉద్యోగులు ఖాళీగా ఉండడాన్ని ఐటీ కంపెనీల్లో 'బెంచ్' అంటారు. ప్రతి ఉద్యోగి ఏటా కనీసం 225 రోజుల పాటు తప్పనిసరిగా ఏదో ఒక ప్రాజెక్ట్ పనిలో నిమగ్నమై ఉండాలని టీసీఎస్ స్పష్టం చేసింది. ఏ ఉద్యోగి అయినా ఏటా 35 రోజులకు మించి బెంచ్ మీద ఉంటే.. అది వారి జీతం, ప్రమోషన్లు, విదేశాలకు పంపే అవకాశాలు కోల్పోవడంతో పాటు ఉద్యోగానికి కూడా ముప్పు తెచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. బెంచ్ సమయంలో ఉద్యోగులే చొరవ తీసుకుని కంపెనీకి చెందిన వేరే ప్రాజెక్టుల్లో పని వెతుక్కోవాలని స్పష్టం చేసింది.

## ఎయిర్‌బస్ విడిభాగాల తయారీలోకి మహీంద్రా



**న్యూఢిల్లీ-నవభూమి:** మహీంద్రా గ్రూప్ అనుబంధ సంస్థ మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్.. ఎయిర్‌బస్, ఎంబ్రాయర్ విమానాల విడిభాగాల తయారీలోకి అడుగు పెడుతోంది. ఇందుకోసం స్పెయిన్‌కు చెందిన ఏర్నోవా ఏరోస్పేస్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కాంట్రాక్టు విలువ 30 కోట్ల డాలర్లు (రూ.2,585 కోట్లు). ఈ కాంట్రాక్టు కింద ఎంబ్రాయర్‌కు చెందిన సి390 మిలీనియం మిలిటరీ రవాణా విమానం సహా పై రెండు కంపెనీల విమానాలకు చెందిన మెటల్ సబ్ అసెంబ్లీలు, విడిభాగాలు తయారు చేస్తుంది. స్పెయిన్, యూకే, పోర్చుగల్, బ్రెజిల్‌లలోని ఏర్నోవా కేంద్రాలకు వాటిని సరఫరా చేస్తుంది.

# హాట్ కేకుల్లా అమ్ముడైన వందలాది ఫ్లాట్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ కంపెనీలిమిటెడ్.. గురుగ్రామ్‌లో కొత్తగా ప్రారంభించిన 'డీఎల్ఎఫ్ ప్రివానా నార్త్ ' ప్రాజెక్ట్‌లోని ఫ్లాట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. కేవలం వారం రోజుల్లోనే రూ.11,000 కోట్ల విలువైన బుకింగ్స్ జరిగాయి. లగ్జరీ ఇళ్లకు డిమాండ్ పెరుగుతుండటంతో డీఎల్ఎఫ్.. ముంబై, గోవా వంటి ప్రాంతాల్లో కూడా తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని చూస్తోంది. ప్రజల ఆదాయం పెరగడం, NRIలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడం వంటి కారణాల వల్ల లగ్జరీ గృహాలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ సేల్స్.. భారతదేశంలో లగ్జరీ ఇళ్ల మార్కెట్ ఊపందుకుందని నిరూపిస్తోంది. డీఎల్ఎఫ్.. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది. ప్రివానా నార్త్' ప్రాజెక్ట్ ధనవంతుల్ని ఆకర్షిస్తోంది. గురుగ్రామ్‌లోని సెక్టార్ 76, 77లో డీఎల్ఎఫ్‌కు 116 ఎకరాల స్థలం ఉంది. అందులో 'DLF ప్రివానా' టౌన్‌షిప్‌లో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇది 17.7 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 1,152 నాలుగు బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్‌లు/ఫ్లాట్స్.. 12 విలాసవంతమైన పెంట్‌హౌస్‌లు ఉన్నాయి. ఒక్కో అపార్ట్‌మెంట్ ధర సగటున రూ.9.5 కోట్లు. పెంట్‌హౌస్‌లు రూ. 25 కోట్లకు అమ్ముడయ్యాయి. ఇంత ఎక్కువ ధర ఉన్నప్పటికీ, అన్నీ ఒకే వారంలో అమ్ముడు పోవడం విశేషం. దేశంలో, విదేశాల్లో ఉన్న ధనవంతులు విలాసవంతమైన ఇళ్లపై ఆసక్తి చూపిస్తున్నారని ఇది తెలియజేస్తుంది.గతంలోప్రివానా వెస్ట్, ప్రివానా సౌత్ ప్రాజెక్టులు కూడా బాగా అమ్ముడయ్యాయి. వాటి ద్వారా కంపెనీకి రూ. 12,800 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇప్పుడు 'ప్రివానా నార్త్' కూడా విజయవంతం కావడంతో గురుగ్రామ్ లగ్జరీ గృహ మార్కెట్‌లో DLF తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. గురుగ్రామ్‌లో దక్కిన విజయాన్ని చూసి డీఎల్ఎఫ్.. ముంబై, గోవా వంటి కొత్త ప్రాంతాల్లో కూడా విస్తరించాలని అనుకుంటోంది. ఈ ఆర్థిక సంవత్సరం చివర్లో.. అక్కడ కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది.లగ్జరీ ఇళ్లకు ఎందుకు ఇంత డిమాండ్ ఉంది? అంటే.. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రజల దగ్గర డబ్బు ఎక్కువగా ఉంటుండటం ఒక కారణం. చాలామంది సంపన్నులు రియల్ ఎస్టేట్‌ను సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. NRIలు కూడా మన దేశంలో లగ్జరీ ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు.ప్రాపర్టీ కన్సల్టెన్సీ CBRE ఇటీవల ఒక రిపోర్ట్‌ను విడుదల చేసింది. దాని ప్రకారం ఈ సంవత్సరం జనవరి-మార్చి నెలల్లో భారతదేశంలో రూ.4 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన 1,930 ఇళ్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 28 శాతం ఎక్కువ. ఈ అమ్మకాల్లో ఢిల్లీ-NCR మొదటి స్థానంలో ఉంది. ముంబై ఆ తర్వాత ఉంది. DLF హోమ్ డెవలపర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆకాష్ ఓహ్రీ మాట్లాడుతూ, "మా గత ప్రాజెక్టులు విజయవంతం కావడానికి కారణం డీఎల్ఎఫ్ అందించే వాటికి ప్రజల్లో ఉన్న డిమాండే. భారతదేశం నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఆలోచనాత్మకంగా రూపొందించిన కమ్యూనిటీలను కోరుకునే వారికి 'ప్రివానా' ఒక మంచి ఎంపిక" అని అన్నారు.

FY25లో DLF రూ. 21,223 కోట్ల రికార్డు స్థాయి అమ్మకాలను నమోదు చేసింది. ఇది గత సంవత్సరం నమోదైన రూ. 14,778 కోట్లతో పోలిస్తే 44 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో DLF ప్రారంభించిన 'ది దాలియాస్' అనే విలాసవంతమైన ప్రాజెక్ట్ ద్వారానే దాదాపు రూ. 13,744 కోట్ల అమ్మకాలు జరిగాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా రూ. 20,000-22,000 కోట్ల అమ్మకాలను లక్ష్యంగా పెట్టుకుంది. గురుగ్రామ్‌లోని 'ది దాలియాస్' తదుపరి దశతో పాటు ముంబై, గోవాలలో కొత్త ప్రాజెక్టులను ప్రారంభించాలని చూస్తోంది.

## ఏబీఎస్ఎల్ఐ 'సూపర్ టర్మ్ ప్లాన్' ఆవిష్కరణ



**ముంబయి-నవభూమి:** ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ ' సూపర్ టర్మ్ ప్లాన్'ను ప్రారంభించింది. ఇది జీవితం, ఆరోగ్యం, ఆదాయ భద్రతను అందించే ఆల్-ఇన్-వన్ టర్మ్ ఇన్సూరెన్స్. ఈ ప్లాన్ లెవెల్ కవర్, పెరిగే కవరేజీ, రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్ వంటి మూడు కవరేజీ ఆప్షన్‌లను అందిస్తుంది. సమగ్ర ఆరోగ్య నిర్వహణ, ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్, తక్షణ క్లెయిమ్ చెల్లింపు, అనుకూలీకరించిన డెత్ బెనిఫిట్స్, వాయిదాలలో ప్రయోజనాలు, ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్ వంటి ప్రత్యేకతలు దీనికి ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా వ్యక్తులు, కుటుంబాలకు దీర్ఘకాలిక భద్రతతో పాటు ఆరోగ్య సంరక్షణ కూడా అందుబాటులోకి వస్తుందని కమలేష్ రావు తెలిపారు.

**ఎన్ఎస్ఈకి మంగళవారం ఎక్స్‌పైరీకి సెబీ ఆమోదం**

సెబీ భారత క్యాపిటల్ మార్కెట్లో కీలక మార్పులను ఆమోదించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) తన ఈక్విటీ డెరివేటివ్స్ కాంట్రాక్టుల గడువు తేదీని గురువారం నుండి మంగళవారానికి మార్చడానికి అనుమతి పొందింది. ఈ కొత్త నిబంధన సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వస్తుంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) మాత్రం గురువారాన్ని తన ఎక్స్‌పైరీ డేగా కొనసాగిస్తుంది. ఈ మార్పు మార్కెట్లో సెటిల్‌మెంట్ల కేంద్రీకరణను తగ్గించి, కార్యకలాపాలను సులభతరం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు.. డిమాండ్‌పై వర్షాల ప్రభావం




**న్యూఢిల్లీ-నవభూమి:** రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తు చేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

**అధిక సరఫరాతో..**

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ గురువారం 19 జూన్ 2025



# ఒకే కారులో విజయ్ దేవరకొండ, రష్మిక.. ఇంత కన్నా ఏం ఆధారాలు కావాలి..!

టాలీవుడ్‌లో హాట్ రూమర్ కపుల్‌గా నిలిచారు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా. వీరిద్దరు కలిసి గీత గోవిందం (2018) , డియర్ కామ్రేడ్ (2019) చిత్రాలలో నటించారు. ఈ సినిమాల సమయంలో వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని, త్వరలో పెళ్లి చేసుకోవడం ఖాయం అని జోస్యాలు చెబుతున్నారు. వారి రిలేషన్ గురించి ఎన్ని ప్రచారాలు జరుగుతున్నా ఇంతవరకు స్పందించింది లేదు. అయితే రష్మిక ఇటీవల 'కుబేర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ గురించి మాట్లాడుతూ, నేను అతని దగ్గర ఉన్నవన్ని తీసుకుంటాను అని చెప్పి అభిమానులలో అనేక సందేహాలు కలిగించింది.ఇక ఇదిలా ఉంటే తాజాగా విజయ్ దేవరకొండ, రష్మిక ఒకే కారులో ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు పక్కనే పక్కనే కూర్చొని కనిపించారు. ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ఈ దృశ్యం కెమెరాకి చిక్కింది. ముంబై ఎయిర్‌పోర్టు వద్ద వీరిద్దరూ ఒకే కారులో ప్రయాణించటం కెమెరాల కంటపడడంతో వీడియో వైరల్ అయింది. తొలుత విజయ్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు రాగా, కొంత సేపటికే రష్మిక కూడా అదే కారులో ఎక్కి కూర్చున్నారు.

దీంతో ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్టు మళ్లీ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లు అయ్యింది.ఇటీవలి కాలంలో పలు ఈవెంట్లకు వీరిద్దరూ ఒకే చోట కనిపించడం, ఒకరిపై మరొకరు ప్రశంసలు కురిపించడం వంటి ఘటనలు ఇప్పటికే సినీవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, రష్మిక నటించిన తాజా చిత్రం 'కుబేర' జూన్ 20న విడుదల కానుంది.మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా రష్మిక ముంబై వెళ్లి ఉంటుంది.

నవచిత్ర



# చైతన్య జ్ఞాపకాలతో అభిమానులను కన్ఫ్యూజ్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత అభిమానులను కన్ఫ్యూజ్ చేస్తుందా.. ? అంటే నిజమే అనే మాట వినిపిస్తుంది. అంతలా ఆమె ఏ విషయంలో కన్ఫ్యూజ్ చేసింది అని అంటే.. తాన్ మాజీ భర్త నాగ చైతన్య గుర్తులను చెరిపేసిందా.. ? లేదా అనే విషయంలో అన్నమాట. ఏ మాయ చేసావే సినిమాతో సామ్ ఇండస్ట్రీకి పరిచయమైంది. ఆ సినిమా తరువాత స్టార్ హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా మారింది. ఇక ఏ మాయ చేసావే సినిమాలో తనతో రొమాన్స్ చేసిన నాగ చైతన్యనే సామ్ ప్రేమించి పెళ్లి చేసుకుంది.పెళ్లి తరువాత అక్కినేని ఇంటి పెద్ద కోడలిగా ఆమె మంచి హోదానే అందుకుంది. ఆ సమయంలోనే తన ప్రేమకు గుర్తుగా ఒంటిపై మూడు టాటూలు వేయించుకుంది. ఇక కలకాలం కలిసి ఉంటారన్న ఈ జనతా నాలుగేళ్లు కూడా కలిసి ఉండలేక విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి చై ను సామ్ మర్చిపోలేక బాగా సతమతమవుతోందని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతూనే వస్తున్నాయి. ఇక ఇప్పటికే చై గుర్తులను ఒక్కొక్కటిగా చెరిపేస్తూ వస్తుందని.. ఆమె నడుము పై భాగంలో ఉన్న చై అనే టాటూను రిమూవ్ చేయించిందని వార్తలు వచ్చాయి.ఇక ఈ మధ్యనే ఆమె ఇంకో టాటూను కూడా చెరిపివేసిందని వార్తలు వచ్చాయి. ఆమె వెనుక మెడ కింద ఏ మాయ చేసావే కి గుర్తుగా %వీజ% అనే అక్షరాలను టాటూ వేయించుకుంది. ఆ సినిమా వలనే చై తో పరిచయం ఏర్పడిందనే గుర్తుగా ఆ టాటూను వేయించుకుంది. ఇక మొన్నటికి మొన్న ఒక వీడియోలో ఆ టాటూ కనిపించకపోవడంతో.. చై గుర్తుగా ఉన్న చివరి టాటూను కూడా సామ్ చెరిపేసి కొత్త జీవితాన్ని మొదలుపెడుతుందని వార్తలు వచ్చాయి.అయితే తాజాగా బాంద్రాలో సామ్ జిమ్ అవుట్ ఫిట్ లో ఆమె కారు ఎక్కుతున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఆ వీడియోలో టాటూ క్లియర్‌గా కనిపించింది. అంటే మొన్న వీడియోలో సామ్ ఆ టాటూను మేకప్ తో కవర్ చేసిందని తెలుస్తోంది. నిజంగా ఆమె ఈ టాటూస్ ను చెరిపివేయలేదని.. కావాలనే అప్పుడప్పుడు సామ్ ఇలా మేకప్ వేసి ఫ్యాన్స్ ను కన్ఫ్యూజ్ చేస్తుందని తెలుస్తోంది. దీంతో నెటిజన్స్ ఆమె తీరుపై మండిపడుతున్నారు. ఎప్పుడు ఒకేలా ఉండాలని.. సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వాలనుకున్నప్పుడల్లా టాటూ గేమ్ ఆడుతున్నావా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇకపోతే సామ్ ప్రస్తుతం బాలీవుడ్ లో ఒక వెబ్ సిరీస్ చేస్తోంది.

# అప్పుడు సార్.. ఇప్పుడు కుబేర



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున కలయికలో సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న సినిమా కుబేర. జూన్ 20న కుబేర రిలీజ్ కానుంది. అంటే మరో రెండ్రోజుల్లో కుబేర థియేటర్లలోకి వచ్చేస్తుంది. రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ కుబేరపై క్రమేపీ అంచనాలు పెరుగుతున్నాయి. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కుబేరపై అంచనాలను ఇంకాస్త పెంచింది. శేఖర్ కమ్ముల తన రూట్ ను మార్చి సీరియస్ జానర్ లో కుబేరను తెరకెక్కించాడని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. బుకింగ్స్ ఆల్రెడీ మొదలవగా, కుబేర సినిమా తమిళ వెర్షన్ కంటే తెలుగు వెర్షన్ బుకింగ్సే ఎక్కువగా ఉండటం విశేషం. హైదరాబాద్ లోని కొన్ని మల్టీప్లెక్సుల్లోని షోలు ఆల్మోస్ట్ హౌస్‌ఫుల్స్ అవుతున్నాయి. అయితే కుబేర తమిళ వెర్షన్ కంటే తెలుగు వెర్షన్‌కే ఎక్కువ బుకింగ్స్ అవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. %గాశ్రీంశీ =ముం% - పవర్‌ఫుల్ క్యారెక్టర్..అయితే ఒకే అందులో మొదటిది తెలుగు ఆడియన్స్ ఏ హీరో సినిమానైనా ఎంకరేజ్ చేయడంతో పాటూ, క్యాస్టింగ్ కూడా ఓ కారణం. అయితే తమిళులు మాత్రం కుబేరను తెలుగు మూవీ అనే అనుకుంటున్నారు. కుబేర సినిమాను బై లింగువల్‌గా తెరకెక్కించినప్పటికీ ధనుష్ మినహా క్యాస్టింగ్, టెక్నీషియన్లు అంతా టాలీవుడ్ కు చెందిన వారే కావడం మరియు ట్రైలర్ కూడా తెలుగు నేటివిటీకి తగ్గట్టే ఉందని తమిళ ఆడియన్స్ ఫీలవుతున్నారు. అందుకే కుబేర తెలుగు బుకింగ్స్ కంటే తమిళ బుకింగ్స్ స్లోగా ఉన్నాయి. గతంలో వెంకీ అట్లూరి- ధనుష్ కలయికలో వచ్చిన సార్ సినిమా విషయంలో కూడా అదే జరిగింది.

సార్ టాలీవుడ్‌లో సూపర్ హిట్ గా నిలవగా అక్కడ మాత్రం హిట్ తో సరిపెట్టుకుంది. ఇప్పుడు కుబేరకు కూడా అదే పరిస్థితి ఎదురవొచ్చంటున్నారు. మరి రిలీజయ్యాక పరిస్థితులేమైనా మారతాయేమో చూడాలి.

# నాకు నటన రాదన్నారు




జన్మతహా మలయాళీ అయినా.. తెలుగులోనే ఎక్కువ సినిమాలు చేసింది అనుపమ పరమేశ్వరన్. ఈ విషయం గురించి ఆమె.. తన తాజా మలయాళ సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' ప్రమోషన్స్‌లో మాట్లాడింది. 'తెలుగులో ఎక్కువ సినిమాలు చేయడానికీ, మాతృభాష మలయాళంలో తక్కువ సినిమాలు చేయడానికి కారణం లేకపోలేదు. మలయాళం 'ప్రేమమ్' సినిమాతో నా కెరీర్ మొదలైంది. తొలినాళ్లలో నన్ను చాలామంది ట్రోల్ చేశారు. నాకు నటనే రాదన్నారు.ఆ విమర్శలు నాలో కసిని పెంచాయ్. జనానికి నచ్చే సినిమాలే చేయాలని అప్పుడే ఫిక్స్ అయ్యాను. అలాంటి సమయంలో తెలుగులో ఆఫర్లొచ్చాయి. అవి సక్సెస్‌లు కూడా అయ్యాయి. దాంతో అనుకోకుండానే తెలుగులో ఎక్కువ సినిమాలు చేశా. అన్ని ట్రోల్స్ వచ్చినా.. నాపై నమ్మకంతో ఇన్నాళ్లకు మళ్లీ 'జానకి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' వంటి గొప్ప సినిమాకు నన్ను ఎంపిక చేశారు దర్శకుడు ప్రవీణ్ నారాయణ్.నన్ను విమర్శించినవారందరికీ ఈ సినిమా సమాధానమిస్తుంది. ఈ సందర్భంగా నాకు మద్దతు ఇచ్చినవారితోపాటు, నన్ను ద్వేషించినవారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నా.' అని పేర్కొన్నది అనుపమ పరమేశ్వరన్. ఈ నెల 27న అనుమప 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా కేరళలో విడుదల కానుంది. సురేశ్ గోపీ లాయర్‌గా నటించిన ఈ చిత్రంలో జానకిగా అనుపమ కనిపించనుంది. 'సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుంది..' అనేది ఈ సినిమా ఉపశీర్షిక.

## శ్రీరామరాజ్యం తర్వాత చిరు-అనిల్ మూవీ కోసం..!

మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. ఇప్పటికే షూటింగ్ చకచక జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లో చిరంజీవితో పాటు నయనతార కూడా పాల్గొంటుంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అందమైన లొకేషన్స్ లో చిరంజీవి, నయనతార కాంబో సీన్స్ షూటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరణ జరుపుతారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుని ఒక చిన్న షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఒక వైపు షూటింగ్ చేస్తూనే మరో వైపు ప్రమోషన్ కోసం కొన్ని షార్ట్ వీడియోలు, స్కిట్స్ వంటివి దర్శకుడు అనిల్ రావిపూడి షూట్ చేస్తూ ఉన్నాడు. వాటిని విడుదల సమయంలో వదలడం అనిల్ రావిపూడికి అలవాటు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు అలా చేయడం వల్లే మంచి రీచ్ దక్కింది. సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ పరంగా, పబ్లిసిటీ పరంగా అనిల్ రావిపూడి చాలా అగ్రెసివ్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవిని ప్రమోషన్స్ కోసం ఫుల్‌గా వాడే అవకాశాలు ఉన్నాయి. అయితే నయనతార ఈ సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నయనతార తన సొంత బ్యానర్‌లో రూపొందిన తన సినిమాలకు సైతం ప్రమోషన్స్‌కి హాజరు కాదు. అప్పట్లో బాలకృష్ణ హీరోగా నటించిన శ్రీరామ రాజ్యం సినిమా ప్రమోషన్స్‌కి నయనతార హాజరు అయింది. ఆడియో విడుదల కార్యక్రమం, 50 రోజుల వేడుక తో పాటు పలు కార్యక్రమాల్లో నయనతార పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాల ప్రమోషన్స్ లో అలా మీడియా ముందుకు వచ్చింది కానీ పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కాలేదు. కేవలం టాలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కు మాత్రమే కాకుండా కోలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కి కూడా నయనతార హాజరు కావడం అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు మెగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యేందుకు నయనతార ఒకే చెప్పిందట. దర్శకుడు అనిల్ రావిపూడి మొదట కథ చెప్పే సమయంలోనే మొత్తం విషయాలను క్లీయర్‌గా చెప్పాడట. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల గురించి ఆయన వివరించాడు. అందుకు తగ్గట్లుగానే పారితోషికం అధికంగా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణ పారితోషికం కంటే ఎక్కువ ఇచ్చేందుకు మేకర్స్ ఒకే చెప్పడంతో నయనతార ప్రమోషన్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం అందుతోంది. సినిమా విడుదల సమయంలో కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి నయనతార సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. నయనతార సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయితే కచ్చితంగా మంచి ఫలితం దక్కవచ్చు.



# డ్రిల్ మాస్టర్ శివశంకర్‌గా చిరంజీవి.. కామెడీకి పొట్ట చెక్కలవ్వాల్సిందే..!



కొద్ది రోజుల క్రితం విశ్వంభర ప్రాజెక్ట్ పూర్తి చేసిన చిరంజీవి ఇప్పుడు తన 157వ సినిమాగా అనీల్ రావిపూడితో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాని 2026 సంక్రాంతి టార్గెట్ కి సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు అనీల్ రావిపూడి 8 సినిమాలు చేయగా, ఇందులో ఒక్క ఫ్లాప్ లేదు. ఆడియన్స్ పల్స్ పట్టి వారికి తగ్గట్టుగానే సినిమాలు తీసి హిట్స్ అందుకుంటున్నాడు. స్టార్స్ నుంచి ఫ్యాన్స్ ఆశించే అంశాలు ఇస్తూనే తన మార్క్ ఎంటర్టైన్మెంట్ అందిస్తున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం చిరు- అనీల్ ప్రాజెక్ట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కుతుంది. మూవీ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.చిరంజీవి అసలు పేరు శివ శంకర్ వరప్రసాద్ కాగా, అదే పేరుతో ఈ సినిమాలో కనిపించనున్నారు. డ్రిల్ మాస్టర్ శివ శంకర్ వరప్రసాద్ గా తన కామెడీతో రచ్చ చేయనున్నారట చిరు. స్కూల్ నేపథ్యంలో వచ్చే కామెడీ సీన్స్ అదిరిపోతాయని, చిరు కామెడీకి థియేటర్లలో పొట్ట చెక్కలయ్యేలా నవ్వడం ఖాయమని అంటున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం'లో బుల్లిరాజుగా మాస్టర్ రేవంత్‌తో హాస్యాన్ని పంచిన అనీల్ రావిపూడి ఇప్పుడు మెగా 157లో చిరంజీవితో తెగ కామెడీ పండించనున్నాడట. చిరుకి జతగా ఇందులో బుల్లిరాజు కూడా ఉంటాడట. చిరు-రేవంత్ మధ్య వచ్చే కామెడీ సీన్స్ ఓ రేంజ్ లో ఉంటాయని అంటున్నారు.చిరు డ్యాన్స్ చేస్తే ఫ్యాన్స్ కి పూనకాలే.. ఇక ఫైట్స్ అయితే నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. వాటితో పాటు చిరంజీవిలోని కామెడీ యాంగిల్ కూడా అదిరిపోతుంది. ఆయన టైమింగ్‌ని పట్టుకోవాలే కానీ మాములుగా ఉండదు. అనిల్ చిరులోని ఆ టైమింగ్ ని పట్టుకుని మెగా 157 సినిమాను చేస్తున్నారట.

## రామోజీ ఫిలిం సిటీ భయానక ప్రదేశం.. జీవితంలో
# అక్కడికి వెళ్లనన్న కాజోల్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు సౌత్‌లో ఒకటి రెండు సినిమాల్లో మాత్రమే నటించింది. కాకపోతే కాజోల్ నటించిన హిందీ చిత్రాలు తెలుగులో డబ్ అయి దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఆమెకి మంచి గుర్తింపు వచ్చేలా చేశాయి. 1992 నుంచి కాజోల్ బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ వచ్చింది.స్టార్ హీరోలు షారుక్ ఖాన్, అజయ్ దేవగన్ సరసన ఎక్కువ సినిమాలు చేసింది. షారుఖ్ ఖాన్ కాజోల్ ఆన్ స్క్రీన్ పెయిర్ కు అప్పట్లో ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరి కాంబినేషన్ లో వచ్చిన బాజీగర్, డూప్లికేట్, దిల్ వాలే దుల్హానియా లే జాయేగి, కుచ్ కుచ్ హోతా హ, కబీ ఖుషి కబీ గమ్, కహెూ నా హెూ, రబ్ నే బనాది జోడి వంటి చిత్రాలు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి.దక్షిణాది ప్రేక్షకులను 'మెరుపు కలలు' అనే చిత్రంతో పలకరించింది. ఇందులో అరవింద్ స్వామి, ప్రభు దేవాలతో కలిసి నటించింది. ఈ చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకొని ధనుష్ 'రఘువరన్ బీటెక్ 2' చిత్రంలో కీలక పాత్ర పోషించి ఆకట్టుకుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లోను కాజోల్ అదరగొడుతుంది. త్వరలో మా అనే సినిమాతో పలకరించనుంది .జూన్ 24 ఈ చిత్రం థియేటర్స్‌లోకి రానుండగా, ఈ సందర్భంగా పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తుంది. తాజాగా హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిలిం సిటీ గురించి ఆసక్తికర కామెంట్ చేసింది కాజోల్. అదొక భయంకర ప్రదేశమని జీవితంలో మళ్ళీ అక్కడికి వెళ్లాలని అనుకోవట్లేదు అని చెప్పుకొచ్చింది.తాను నటించిన ఓ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరగ్గా.. ఆ సమయంలో తాను నెగిటివ్ వైబ్స్ ఎదుర్కొన్నానని కాజోల్ చెప్పుకొచ్చారు. కొన్ని ప్రదేశాలు భయపెట్టాయి. వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకున్నారు. జీవితంలోమరోసారి రామోజీ ఫిల్మ్ సిటీ వెళ్లాలనుకోలేదని ఆమె అన్నారు. అంతే కాదు.. రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచంలోనే అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా వర్ణిస్తూ కామెంట్ చేసింది కాజోల్.

# నాకూ ఫ్యామిలీ ఉంది.. డబ్బులు సంపాదించాలి.. టెస్ట్ క్రికెట్‌పై బుమ్రా ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:** గతంలో టెస్ట్ క్రికెట్ అంటే ఎంతో గౌరవం ఉండేది. సుదీర్ఘ ఫార్మాట్‌లో సత్తా చాటిన వారినే ఉత్తమ క్రికెటర్లుగా పరిగణించేవారు. క్రమం తప్పకుండా టెస్ట్ మ్యాచ్‌లు జరుగుతుండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ దాదాపుగా తగ్గిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెంచేందుకు ఐసీసీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం పెద్దగా ఉండడం లేదు. ప్రముఖ ఆటగాళ్లు కూడా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించేస్తున్నారు. తాజాగా టీమిండియా స్టార్స్ అయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రపంచస్థాయి బౌలర్ అయిన జస్ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ క్రికెట్ ఆడేందుకు కాస్త వెనకడుగు వేస్తున్నాడు. త్వరలో ప్రారంభం కాబోతున్న ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండలేనని తేల్చేశాడు. తాజాగా మాజీ ఆటగాడు దినేష్ కార్తీక్‌తో మాట్లాడిన బుమ్రా టెస్ట్ క్రికెట్‌పై తన మనసులో మాటలను బయటపెట్టాడు. టెస్ట్ క్రికెట్ ఆడాలా, వద్దా అనే విషయంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉండాలని అన్నాడు.

# రెడిట్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్



**న్యూఢిల్లీ -నవభూమి:** రెడిట్ సోషల్ మీడియా సంస్థకు.. భారత లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్( బ్రాండ్ అంబాసిడర్ అయ్యారు. క్రీడా వర్గాల్లో, క్రీడా అభిమానుల్లో తమ ఎన్గేజ్‌మెంట్‌ను విస్తరించాలన్న ఉద్దేశంతో సచిన్‌ను అంబాసిడర్‌గా నియమించినట్లు తెలుస్తోంది. తన అఫీషియల్ రెడిట్ అకౌంట్ ద్వారా సచిన్ అభిమానులకు అందుబాటులో ఉండాడు. ఆ ఫ్లాట్‌ఫామ్‌లో యూజర్స్‌తో యాక్టివ్‌గా ఎంగేజ్ అవుతాడు. సబ్‌రెడిట్స్‌తో చర్చల్లో సచిన్ పాల్గొననున్నాడు. పర్సనల్ స్టోరీలు, మ్యాచ్ విశ్లేషణలు, విశిష్టమైన కాంటెంట్‌ను తన ఫ్యాన్స్ సచిన్ షేర్ చేసుకోనున్నారు. భారత క్రికెట్, భారతీయ క్రీడల గురించి రెడిటర్స్‌తో చర్చించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సచిన్ పేర్కొన్నారు. ఫ్యాన్స్‌తో కొత్త రీతిలో తమ అనుభవాల్ని పంచుకునే అవకాశం వచ్చిందన్నారు.

నవక్రీడ

# మొదలైంది డబ్ల్యూటీసీ రేసు



**న్యూఢిల్లీ - నవభూమి:** రాబోయే రెండేళ్ల కోసం సరికొత్త వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) సైకిల్ మంగళవారం నుంచి ఆరంభమైంది. ఇందులో భాగంగానే శ్రీలంక-బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి టెస్టు జరుగుతోంది. ఇటీవల లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాను నాలుగు రోజుల్లోనే మట్టి కరిపించి దక్షిణాఫ్రికా తొలిసారి వరల్డ్ టెస్టు చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆ పోరుతో 2023-2025 డబ్ల్యూటీసీ సీజన్ ముగిసింది. ఇక నాలుగో ఎడిషన్ కోసం మొత్తం తొమ్మిది జట్లు (భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, వెస్టిండీస్) పోటీపడుతున్నాయి. మరోవైపు అఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వే జట్లు ఆడే టెస్టులు మాత్రం డబ్ల్యూటీసీ కిందికి రావు.ప్రతీ జట్టుకు ఆరు సిరీసలు: డబ్ల్యూటీసీలో ప్రతీ జట్టు ఇంటా, బయటా కలిపి ఆరు సిరీస్‌లు ఆడుతుంది. ప్రతీ సిరీస్ కూడా రెండు నుంచి ఐదు టెస్టుల మధ్య ఉంటుంది. విజయాల ద్వారా గెలుచుకున్న పాయింట్లను బట్టి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. మొత్తంగా రెండేళ్లలో ఈ తొమ్మిది జట్లు 27 సిరీసల్లో తలపడుతాయి. ఇంగ్లండ్ అత్యధికంగా 21 మ్యాచ్‌లు ఆడనుండగా.. ఆ తర్వాత ఆసీస్ (20), ఇండియా (18) ఉన్నాయి. ఇందులో గిల్ సేన స్వదేశంలో తొమ్మిది టెస్టులు మాత్రమే ఆడనుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**